RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ 29 మే 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:304

# ఇందిరమ్మ ఒక తరం అయితే..



# ఎన్టీఆర్ ఒక శకం..



## ఎన్.టి. రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి

తెలుగుజాతి అన్నా అని పిలుచుకునే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషం

దేశ చరిత్ర నుంచి ఎవరు స్ఫూర్తి పొందాలన్నా ముగ్గురు జాతి రత్నాలను తలచుకోవాలి

భారత రాజ్యాంగాన్ని రచించి పేదలకు ఓటు హక్కును కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను మొదటగా స్మరించుకోవాలి

భూ సంస్కరణలు తెచ్చి పేదలకు పంచి హక్కులు కల్పించిన ఇందిరా గాంధీ ని తలచుకోవాలి

నీతి, నిజాయితీ, ఉక్కు సంకల్పం కలిగిన నాయకుడు ఎన్టీఆర్ ను స్మరించుకోవాలి

మానవ మనుగడ ఉన్నంత కాలం ఈ ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాల్సిందే

కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏంటని కొందరు మాట్లాడుకుంటున్నారు.

విమర్శలు చేస్తున్నారు

కులాలు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా జాతి గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్

ఇది కేవలం ఒక విగ్రహం మాత్రమే కాదు.. రాజకీయాలకు అతీతమైన స్ఫూర్తి

ఒక ముఖ్యమంత్రిగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం జీవిత కాలం గుర్తుండిపోయే జ్ఞాపకం

తుమ్మల, మండవ, కడియం, మోత్కుపల్లి లాంటి ఎందరో నాయకులను తెలంగాణకు అందించిన ఘనత ఎన్టీఆర్ ది

కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా గుర్తించి నాయకుడిని చేసింది ఎన్టీఆర్ నే

వాళ్ళే కాదు ఆయన పేరు పెట్టుకున్న వాళ్ళు కూడా ఆయన విగ్రహాన్ని పెట్టడాన్ని విమర్శిస్తున్నారు

కొందరు నకిలీల మాటలను పట్టించుకోవల్సిన అవసరం లేదు

సన్నబియ్యం అందించే స్ఫూర్తి వెనక అన్నగారు అందించిన రూ.2 కిలో బియ్యం పథకం ఉంది

ఆడబిడ్డలకు చీరలతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో ఎన్టీఆర్ స్ఫూర్తి ఉంది

బలహీన వర్గాలు పాలకులుగా మారడం వెనక అన్నగారి సహకారం ఉంది

పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పేదలు ఆత్మ గౌరవంతో బ్రతికే అవకాశం కల్పించిన ఘనత ఎన్టీఆర్ ది

మా ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయాల్లో ఇందిరమ్మ, ఎన్టీఆర్ స్ఫూర్తి కనిపిస్తుంది

ఇందిరమ్మ ఒక తరం అయితే.. ఎన్టీఆర్ ఒక శకం..

ఆ ఇద్దరి స్ఫూర్తితో ప్రజా పాలన అందిస్తున్నాం

అన్నగారు ఆనాడు ఆడబిడ్డలకు కల్పించిన హక్కుల స్ఫూర్తిగా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం

రైతును రాజును చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తుంది

ఆనాడు రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్ కల్పిస్తే అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ ది

అన్నగారి స్ఫూర్తితోనే నిరుపేదలకు టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నాం

మా ప్రభుత్వం వచ్చాక మొదటి ఏడాదిలోనే 65 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

మహిళల కోసం 60 వేల కోట్లు ఖర్చు చేశాం

ఉపఎన్నికల్లో మీ అందరూ అండగా ఉండటం వల్లే ప్రజా పాలన ముందుకు సాగుతోంది

భవిష్యత్ లోనూ మీ సహకారం ఇలాగే కొనసాగాలి

2034 వరకు ప్రజా ప్రభుత్వానిదే అధికారం

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం

ప్రపంచ దిగ్గజ కంపెనీలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తాం

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తాం

ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , వేం నరేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ , శాసనసభ్యుడు వి. నవీన్ యాదవ్ , ఇతర ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ కుమారులు నందమూరి రామకృష్ణ, మోహనకృష్ణ గారితో పాటు కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు

## ప్రపంచానికే తలమానికంగా "ఫ్యూచర్ సిటీ"

### ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

వార్తా 2 లో



## ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వార్తా 2 లో




## భారత రత్న ఇవ్వాలి

### మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

వార్తా 4 లో



## నాలుగు రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులు

న్యూఢిల్లీ, మే 28 జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ బాధ్యతల తర్వాత ఇదే తొలి పెద్ద పునర్వ్యవస్థీకరణభారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధిష్ఠానం పలు రాష్ట్రాల్లో పార్టీ నాయకత్వంలో కీలక మార్పులు చేసింది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, త్రిపుర రాష్ట్రాలకు కొత్త పార్టీ అధ్యక్షులను నియమిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు.తాజా మార్పుల ప్రకారం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రిగా ఉన్న హర్ష్ మల్హోత్రాకు ఢిల్లీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. వీరేంద్ర సచ్‌దేవా స్థానంలో ఆయన ఈ పదవిని చేపట్టనున్నారు. హర్యానా బీజేపీ నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ అర్చనా గుప్తాను, పంజాబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సర్దార్ కేవల్ సింగ్ ధిల్లాన్‌ను, త్రిపుర సారథిగా డాక్టర్ అభిషేక్ దేబ్రాయ్‌ను నియమించారు.నితిన్ నబిన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీలో జరిగిన తొలి పెద్ద పునర్వ్యవస్థీకరణ ఇదే కావడం గమనార్హం. ఈ నియామకాల్లో పంజాబ్ అధ్యక్షుడి ఎంపికకు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మార్పు కీలకంగా మారింది. ప్రస్తుతం ఆప్ పాలనలో ఉన్న పంజాబ్‌లో కాంగ్రెస్ నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ రాజకీయ అవకాశాన్ని అందిపుచ్చుకుని కీలక శక్తిగా ఎదగాలని బీజేపీ భావిస్తోంది.ఈ కొత్త అధ్యక్షులు త్వరలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, ఇతర కేంద్ర నాయకులతో సమావేశం కానున్నారు. వీరి నేతృత్వంలో రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో కొత్త కార్యవర్గాల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది.

## మాట ఇచ్చాము నిలబెట్టుకున్నాం

### టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్......

కాంగ్రెస్ పార్టీ అంటేనే మాట ఇస్తే కట్టుబడి ఉంటామని చెప్పడానికి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఒక తార్కాణం...

నగరం నడి ఒడ్డున అన్న ఎన్టీఆర్ విగ్రహం పెడతాం అన్నాం సీఎం చేతుల మీదగా ఆవిష్కరించుకున్నాము

యావత్ ప్రపంచ తెలుగు వారికి ఆయన అన్నగారు... ఎన్టీఆర్ను ఓ పార్టీకో, ఓ కులానికి అంట కట్టవద్దు...

బడుగు బలహీన వర్గాలకు పేదవారికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పెట్టి చిరస్థాయిగా నిలిచిపోయారు...

ఇందిరా గాంధీ దేశంలో పేద ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పరితపించారు..

ఎన్టీఆర్ కూడా ఇందిరా గాంధీ లాగా ఆమె బాటలో పయనించి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేసారు

కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కలలను కళాకారులను గౌరవించుకోవడం...

ఎన్టీఆర్ ను గౌరవించుకోవడం అంటే యావత్ తెలుగుజాతిని గౌరవించుకోవడం లాంటిది..

ఎన్టీఆర్ లాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల కోసం పనిచేస్తున్నారు....

రేవంత్ రెడ్డి నేతృత్వంలో జూబ్లీహిల్స్ లో మంచి మెజారిటీతో గెలిచాము. అదే వేగంతో రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ఎన్నికల్లో 100 సీట్లకు పైగా గెలుస్తాం..

గెలిచాక ఇప్పుడు ఇచ్చే సంక్షేమానికి రెట్టింపు ఇస్తాం

ప్రజాబలం

29 మే 2026 శుక్రవారం

# ఒకవైపు శాంతి మంత్రం.. మరోవైపు యుద్ధ తంత్రం..!

పశ్చిమాసియాలో త్వరలోనే శాంతి నెలకొంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి శుభవార్త చెప్పారు. ఇరాన్ కూడా యురేనియం వదులుకునేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో ఇక అంతా మంచే జరుగుతుందని భావిస్తున్న వేళ అమెరికా ఆత్మరక్షణ పేరుతో ఇరాన్‌పై భీకర దాడులు మొదలు పెట్టింది. మరోమారు తన సైనిక బలాన్ని ప్రదర్శించింది. ఇరాన్ దక్షిణ తీర ప్రాంతాల్లోని బందర్ అబ్బాస్, క్వెష్మ్ పోర్టు సమీపంలోని సైనిక స్థావరాలు, క్షిపణి లాంచ్ ప్యాడ్లు, సముద్రంలో మైన్లు (మందుపాతరలు) పరచే బోట్లు, నేవీ బేస్‌లపై తీవ్ర దాడులు జరిపింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమోతీ హాకిన్స్ ఈ దాడులను "ఆత్మరక్షణ చర్య"గా సమర్థించారు. ఇరాన్ తీరం వెంట ఉన్న క్షిపణి స్థావరాలు తమ విమాన వాహక నౌకలు, యుద్ధ నౌకలకు నేరుగా ముప్పు కలిగించాయని, మందుపాతరలు పరచడానికి ప్రయత్నించే బోట్లను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. లర్క్ ద్వీపంలో కనీసం నలుగురు మరణించినట్లు సమాచారం. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ కూడా పాల్గొన్నట్లు కొన్ని వార్తా వర్గాలు పేర్కొన్నాయి.ప్రపంచ ఇంధన మార్గాల్లో ఆక్సిజన్‌గా భావించే హోర్ముజ్ జలసంధి దాదాపు మూడు నెలలుగా స్తబ్దంగా మారింది. అమెరికా?ఇజ్రాయెల్ కూటమి, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఈ కీలకమైన నౌకా మార్గాన్ని అడ్డుకోవడంతో, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన హెచ్చరిక సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి 1967 సూయజ్ కాలువ సంక్షోభాన్ని గుర్తు చేస్తోంది. 1967 అరబ్?ఇజ్రాయెల్ యుద్ధంలో సూయజ్ కాలువలో 15 నౌకలు చిక్కుకుపోయి, ఎనిమిదేళ్లపాటు అక్కడే కూరుకుపోయాయి. 'ఎల్లో ఫ్లీట్'గా ప్రసిద్ధి చెందిన ఆ నౌకలు తుప్పు పట్టి, చరిత్రలో ఒక హెచ్చరికగా మిగిలిపోయాయి. ఇప్పుడు హోర్ముజ్‌లోనూ అదే దృశ్యం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్ని రోజులు ఈ దిగ్బంధనం కొనసాగుతుందో, ఎన్ని ఓడలు ఈ జలసంధిలో నిలిచిపోతాయో ప్రస్తుతం ఎవరూ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు. ఈ సంక్షోభం సైన్స్ ఫిక్షన్ లాగా అనిపించినా, వాస్తవం మాత్రం తీవ్రంగా ఉంది.సంక్షోభం ప్రారంభం నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్పష్టమైన దూరదృష్టితో ముందుకు వెళ్తోంది. హోర్ముజ్‌పై ఆధారపడకుండా చమురు రవాణా చేసేందుకు ప్రత్యామ్నాయ పైప్‌లైన్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేసింది. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావొచ్చని అంచనాలు ఉన్నాయి. దౌత్య చర్చలు జరుగుతున్నా, దీర్ఘకాలిక ఉద్రిక్తతలు కొనసాగే అవకాశం ఉందని అబుదాబి అంచనా వేస్తోంది. ఇది ఒక దేశం మాత్రమే కాదు, మొత్తం గల్ఫ్ ప్రాంతం యొక్క భద్రతా వ్యూహంలో భాగం.సంక్షోభం త్వరలో ముగిసి, చమురు ధరలు అనియంత్రితంగా పెరగకుండా సమతుల్యత నిలుస్తుందని వారు నమ్ముతున్నారు. అయితే ఈ ఆశలు ఎంతవరకు వాస్తవ రూపం దాల్చేయనేది ప్రశ్నార్థకం. ప్రపంచవ్యాప్తంగా రోజుకు సుమారు 20 మిలియన్ బ్యారెల్స్ చమురు సరఫరా అంతరాయం కలిగింది. సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలు, అత్యవసర నిల్వలు విడుదల చేయడం ద్వారా తాత్కాలికంగా పరిస్థితిని నియంత్రించగలిగాయి. కానీ ఈ నిల్వలు ఎప్పటికప్పుడు అయిపోతాయి.ఇరాన్ సంకల్పం. ఆర్థిక ఒత్తిడిఇరాన్ వైపు చూస్తే, తీవ్రమైన ఆర్థిక సవాళ్ల మధ్య కూడా వెనక్కి తగ్గే సంకేతాలు కనిపించడం లేదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ క్షీణత వంటి సమస్యలు ఉన్నప్పటికీ, ఉనికి కోసం పోరాటం కొనసాగుతోంది. రెండు వైపులా 'ముందుగా ఎవరు ఒప్పుకుంటారు' అని వేచి చూడడం జరుగుతోంది. ఇలాంటి స్థిరత్వం లేని ఎదురు చూపు ప్రపంచానికి మరింత నష్టం కలిగిస్తుంది. హోర్ముజ్‌ను శాశ్వతంగా మూసివేయడం ఎవరికీ లాభదాయకం కాదు. త్వరిత తాత్కాలిక ఒప్పందం అవసరం. అయితే గత చరిత్ర చెప్పినట్లు, ఒక్కసారి సాధారణమైన సంక్షోభాలు కాలక్రమేణా దీర్ఘకాలిక సమస్యలుగా మారే ప్రమాదం ఉంది. ప్రపంచ ఇంధన భద్రత ఇకపై భౌగోళిక రాజకీయాలపై ఆధారపడి ఉండదు. వైవిధ్యపరమైన సరఫరా మార్గాలు, పునరుత్పాదక ఇంధనాల వైపు వేగవంతమైన మార్పు, ప్రాంతీయ దేశాల మధ్య సహకారం ? ఇవి భవిష్యత్ కోసం అనివార్యమైన అడుగులు.చరిత్ర నుంచి నేర్చుకోకపోతే, ఆర్థిక వ్యవస్థలు మాత్రమే కాదు, సమగ్ర ప్రపంచ స్థిరత్వం కూడా ప్రమాదంలో పడుతుంది. సమయం ఇంకా ఉంది, కానీ చాలా తక్కువగా ఉంది.ఏప్రిల్ 7న ప్రకటించిన సీజ్‌ఫైర్ అమలులో ఉన్నప్పటికీ ఇరాన్ తన సైనిక సామర్థ్యాన్ని వేగంగా పునరుద్ధరిస్తోందని అమెరికా ఇంటెలిజెన్స్ గుర్తించింది. ఇది ఇరాన్‌కు స్పష్టమైన హెచ్చరిక. దోహాలో జరుగుతున్న కీలక దౌత్య ప్రయత్నాలుదాడులు జరుగుతున్న అదే సమయంలో ఖతార్ రాజధాని దోహాలో ఇరాన్?అమెరికా దూతల మధ్య కీలక చర్చలు సాగుతున్నాయి. ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబఫ్ నేతృత్వంలోని బృందం ఈ సంప్రదింపుల్లో పాల్గొంటోంది. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి మాట్లాడుతూ అనేక అంశాలపై అవగాహన కుదిరినట్లు, అయితే ఇంకా కొన్ని కీలక సమస్యలు మిగిలి ఉన్నాయని తెలిపారు.ఇరాన్ ప్రధాన దృష్టి యుద్ధ ముగింపు (లెబనాన్‌తో సహా) వైపే ఉందని, ప్రస్తుతం అణు అంశాలను చర్చించడం లేదని స్పష్టం చేశారు.యుద్ధం పూర్తిగా ముగిస్తే 60 రోజుల వ్యవధిలో అణు సంబంధిత చర్చలు ప్రారంభించవచ్చని సంకేతాలిచ్చారు. ఖతార్ మధ్యవర్తిత్వం ఈ చర్చలకు కీలకమవుతోంది. లెబనాన్‌పైనా దాడులు జరగకుండా ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది.ఈ తరుణంలో అమెరికా 33 మిసైల్ సైట్లలో దాదాపు 30ను తిరిగి కార్యకలాపాలు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 70 శాతం మొబైల్ మిసైల్ లాంచర్లను మోహరించింది. ఇది ఇరాన్ ఎదురుదాడి సామర్థ్యాన్ని ఇప్పటికీ కాపాడుకోవాలన్న సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. మరోవైపు అమెరికా దాడులు ఇరాన్‌ను మరింత ఒత్తిడికి గురి చేసి చర్చల టేబుల్ వద్ద రాజీకి సిద్ధం చేయడానికి ఉద్దేశించినట్లు కనిపిస్తోంది. ఈ ద్వంద్వ వ్యూహం (దాడి + దౌత్యం) మధ్యప్రాచ్య రాజకీయాల సారాంశాన్ని బయటపెడుతోంది. స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ భద్రత, ఇరాన్ అణు కార్యక్రమ నియంత్రణ, ప్రాంతీయ స్థిరత్వం ? ఇవన్నీ అమెరికా స్ట్రాటజిక్ లక్ష్యాలు. ఇరాన్ మాత్రం ఆర్థిక ఒత్తిడి, సైనిక నష్టాల నుంచి బయటపడి తన ప్రాంతీయ ప్రభావాన్ని కాపాడుకోవాలని చూస్తోంది.ఈ చర్చలు విజయవంతమైతే మధ్యప్రాచ్యంలో కొత్త శాంతి అధ్యాయంమొదలవుతుంది. ఇరాన్ ఆయిల్ ఎగుమతులు సాఫీగా జరగడం, ఆర్థిక ఉక్కిరిబిక్కిరి తగ్గడం, ప్రాంతీయ ఉద్రిక్తతలు తగ్గడం వంటి సానుకూల ఫలితాలు వస్తాయి. కానీ ఒప్పందం కుదరకపోతే ఉద్రిక్తతలు మరింత పెరిగి పెద్ద యుద్ధంగా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుతం రెండు వైపులా "ఒప్పందం కావాలి" అన్న కోరిక కనిపిస్తోంది. అయితే షరతులు, అణు అంశాలు, సైనిక నియంత్రణ వంటి విషయాల్లో ఇంకా తీవ్ర అసమ్మతి నెలకొని ఉంది.

# ప్రపంచానికే తలమానికంగా "ఫ్యూచర్ సిటీ"

## ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం





**FCDA కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : ప్రపంచానికే తలమానికంగా ఉండేలా "ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, డి .శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఞ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ప్రతిష్టాత్మక "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టు ప్రాంతంలో పర్యటించి నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖీజణూ) కార్యాలయ భవనం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు ు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఫ్యూచర్ సిటీ" ప్రాజెక్టును ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు.

ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖీజణూ) కార్యాలయ ప్రారంభోత్సవాన్ని కి సంబంధించిన తేదీల పై ముఖ్యమంత్రి తో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఫ్యూచర్ సిటీలో తీసుకునే ప్రతి నిర్ణయం, ప్రతి నిర్మాణం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో పనిచేస్తోందన్నారు.

ప్రస్తుతం వేస్తున్న పునాదులు రాబోయే తరాలకు ఆధునిక తెలంగాణ నిర్మాణానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు.

భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే నగరంగా ఫ్యూచర్ సిటీ ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.

ఇప్పటికే పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని, గ్లోబల్ ప్రెజెన్స్ కలిగిన అనేక ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు.

యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని వేగవంతంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎదురైన అనేక సవాళ్లను అధిగమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఫ్యూచర్ సిటీ తెలంగాణకే కాకుండా దేశానికే తలమానికంగా నిలిచే ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటోందని, ఈ ప్రాజెక్టు ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

ప్రపంచంలోని అనేక దేశాలు, రాష్ట్రాలు సైతం ఆలోచించని విధంగా తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్‌లో కొనసాగుతున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనుల పురోగతిని సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.

అనంతరం మంత్రులు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శ్రీ కె. శశాంక, ఐఏఎస్, మహేశ్వరం డీసీపీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాంఉత్తమ్‌కుమార్‌రెడ్డి



రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు..

గురువారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు పై ఏర్పాటు చేసిన సమావేశానికి రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి ఈ పర్యటనలు సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, ఎలాంటి ఆర్థిక పరిస్థితులు ఎదురైనా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిస్తే రైతులు అస్సలు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులకు నష్టం జరగనివ్వమని మంత్రి తెలిపారు.రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. నాలుగు, ఐదు రోజులు పాటు ఇసుక వాహనాలను పంట కొనుగోలు కోసం, అన్లోడింగ్ కోసం ఉపయోగించుకోవాలని తెలిపారు. యాసంగి పంట రికార్డ్ స్థాయిలో వచ్చిందని ,వరి ధాన్యం, జాగ్రత్తలు పాటిస్తూ ధాన్యమును గోడౌన్లకు తరలించాలన్నారు.

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సారి వరి ధాన్యం అద్భుతమైన పంటలు పండాయని, రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయటం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. మద్దతు ధర ప్రకటించిన ప్రకారం రైతులు పండించిన ధాన్యాన్ని సేకరిస్తూ అత్యధిక మొత్తంలోడబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. తడచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఐ టీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈసారి వరి ధాన్యం ఎక్కువ దిగుబడి వచ్చిందని, రైతుల పక్షాన ప్రభుత్వం ఉందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 2,75,686.220 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది.జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ జిల్లా పౌర సరఫరాల అధికారి రోజా రాణి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి,మండల తాసిల్దార్లు, యం పి ఓ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పవన్ పై కామెంట్స్.. బీజేపీ ఫైర్

హైదరాబాద్, మే 28 ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన కేసుల విషయంలోలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సంఘీభావ సమావేశం ఇప్పుడు రెండు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర దుమారానికి దారితీసింది. నాగేశ్వర్‌కు మద్దతు తెలపాల్సిన వేదికపై, కొందరు వక్తలు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యంగా వ్యక్తిగత దూషణలకు దిగడం రాజకీయ రంగు పులుముకుంది. అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛను అణచివేస్తున్నారంటూ మొదలైన ఈ చర్చ, కొద్దిసేపటికే దారి తప్పింది. వేదికపై ఉన్న కొందరు వక్తలు ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుతూ, పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం , ఆయన తీరుపై అత్యంత అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయింది. సంఘీభావ సభ కాస్తా పవన్ కల్యాణ్ టార్గెట్ సభగా మారిపోయిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలపై బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌పై కొంతమంది చేసిన అనుచిత వ్యాఖ్యలు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను ఏపీ బీజేపీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 12 సంవత్సరాల తర్వాత కూడా ప్రాంతీయ భేదాలు, ప్రజల సెంటిమెంట్ రెచ్చగొట్టడం దేనికి సంకేతం? ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలు, ప్రాంతీయభావోద్వేగాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ తన తప్పును తానే ఒప్పుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజా వేదికలపై మాట్లాడే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ సమావేశంలో చేసిన వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో జనసేన శ్రేణులు భగ్గుమన్నాయి. పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పవన్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడిన మేధావులను బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదంపై మేధావి వర్గంలో కూడా చీలిక కనిపిస్తోంది. నాగేశ్వర్‌పై కేసులను ఖండించడంలో తప్పు లేదని, కానీ అదే సమయంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులను వ్యక్తిగతంగా దూషించడం వల్ల అసలు సమస్య పక్కదారి పడుతుందని కొందరు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు.

# చెరుకు రమేష్ కు ప్రతిష్టాత్మక “గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు” ప్రదానం




హైదరాబాద్,మే 28 తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి, సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మరియు నేషనల్ ఆంటీ క్రైమ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ కు ప్రతిష్టాత్మక “గౌతమ బుద్ధ సేవ రత్నం అవార్డు”ను రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమం లో ఘనంగా అందించడం జరిగింది.

సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషిని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చెరుకు రమేష్ మాట్లాడుతూ “ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది. గౌతమ బుద్ధుడు చూపిన సమతా, కరుణ మార్గంలో సామాజిక న్యాయం కోసం మరింత కృషి చేస్తాను” అని తెలిపారు–

“సామాజిక సేవలో విశేష కృషి చేసిన వారికి జాతీయ స్థాయిలో ఇచ్చే గౌరవం ఈ అవార్డు.



# పేద విద్యార్థిని వైద్యానికి వెస్సో సహాయం




హైద్రాబాద్ మే 28 :ఖమ్మం నివాసి విద్యార్థిని కన్నెకంటి పవిత్ర (20) గత ఆరు నెలలుగా అప్లాస్టిక్ అనీమియా అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతూ ప్రస్తుతం అత్యవసరం గా బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది! ఈ శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్నప్పటికీ ఆమె తల్లిదండ్రులలో ఎవరి బోన్ మారో మ్యాచ్ కావడం లేదు. రక్త సంబంధం లేని దాత బోన్ మారో పవిత్ర కు ట్రాన్స్ ప్లాంట్ చేయగలమని డాక్టర్లు చెప్పారు. మొత్తం మీద, 6 లక్షల వరకు అదనంగా ఖర్చు వారు భరించవలసి వస్తున్నది! ప్రస్తుతం ఆమె హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతోంది.పవిత్ర బీ.టెక్ మూడవ సంవత్సరం చదువుతోంది. ఆమె తండ్రి కన్నెకంటి గోవిందాచారి వృత్తి రీత్యా కార్పెంటర్ అయినందున స్వల్ప దినసరి ఆదాయంతో భార్య, ఇద్దరు కూతుర్లతో కూడిన కుటుంబాన్ని పోషించడం ఆయనకు కష్టంగా ఉంది. ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండటంతో, కుమార్తె ప్రాణాలను కాపాడుకొనేందుకు అవసరమైన చికిత్స ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉన్నారు! వెస్సో సేవల గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు, పవిత్రకు అత్యవసరంగా బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించేందుకు ఆర్థిక సహాయం అందించమని వెస్సో ట్రస్ట్‌ను అభ్యర్థించారు. స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతలసహకారంతో పవిత్రకు 50 వేల రూపాయలు అందజేశారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే: ప్రశిక్షణా తరగతుల్లో ఎన్. రాంచందర్ రావు ధీమా

## దేశవ్యాప్తంగా యూనిఫామ్ సివిల్ కోడ్ (UCC) అమలు దిశగా అడుగులు – స్వాగతించిన ముస్లిం మహిళలు.

## ఓట్ల రాజకీయం కోసమే ‘ఎస్ఐఆర్’ (ూ×=) పై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల దుష్ప్రచారం.

## రైతుల పక్షాన నిలబడేది బిజెపినే.. ధాన్యం చివరి గింజ కొనేవరకు పోరాటం ఆగేది లేదు.

## క్యాడర్ బేస్ పార్టీ నుండి మాస్ బేస్ పార్టీగా బిజెపి ప్రస్థానం --- యువత, మహిళలు బిజెపి వైపు చూస్తున్నారు.



రంగారెడ్డి జిల్లా మే 28 ,: మొయినాబాద్‌లో నిర్వహించిన “పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ మహాభియాన్” రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై కార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించడానికే ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళల, పిల్లల హక్కుల కోసమే ‘యూనిఫామ్ సివిల్ కోడ్’ (ఖజజ):

బిజెపి సిద్ధాంతంలో, మేనిఫెస్టోలో భాగమైన ఆర్టికల్ 370 రద్దును ఏ విధంగా సాధించామో, అదే విధంగా దేశానికి యూనిఫామ్ సివిల్ కోడ్ (ఖజజ) కూడా అంతే అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉత్తరాఖండ్, గోవా, అస్సాం రాష్ట్రాలు ఈ చట్టాన్ని తీసుకొచ్చాయని.. అస్సాం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయమని కొనియాడారు.

“ఖజజ అంటే ఏదో ఒక మతానికి వ్యతిరేకం కాదు. దీనివల్ల దేశంలోని మహిళలకు, చిన్న పిల్లలకు చట్టబద్ధమైన ఆస్తి హక్కులు, అడాప్షన్ హక్కులు లభిస్తాయి. షెడ్యూల్డ్ తెగల (ఞతీఱపవశ్రీం) సంస్కృతీ, సాంప్రదాయాలకు మినహాయింపు ఇస్తూ.. దేశంలోని మిగతా అందరికీ ఒకే సివిల్ చట్టం వర్తిస్తుంది. ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళలకు న్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ గారిని దేశవ్యాప్తంగా మహిళలు స్వాగతిస్తున్నారని ఆయన గుర్తుచేశారు.

ఓటర్ల జాబితా ప్రక్షాళన (SIR) పై సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పును భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందని రాంచందర్ రావు గారు తెలిపారు. దొంగ ఓటర్లు, చనిపోయిన వారి ఓట్లను తొలగించేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 10 సార్లు ఈ ప్రక్షాళన జరిగినా మాట్లాడని వారు.. ఇప్పుడు ఓటమి భయంతోనే ఈవీఎంలపై, ఎస్ఐఆర్ (ూ×=) లపై సాకులు వెతుకుతున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మెంటాలిటీ ఒకటేనని, యువతను రెచ్చగొట్టి రైల్వే స్టేషన్లు, ఆఫీసులు తగలబెట్టించేటువంటి విచ్ఛిన్నకర శక్తులకు ఇరు పార్టీల నేతలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ఆడుకుంటోందని విమర్శించారు. రైతులకు ఇస్తామన్న రూ. 15,000 రైతు భరోసా ఇప్పటివరకు సరిగ్గా ఇవ్వలేదని, ఒకటో తేదీన జీతాలు ఇస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఉద్యోగులకు, రిటైర్డ్ సిబ్బందికి పెన్షన్లు, బెనిఫిట్స్ ఇవ్వలేని చేతగాని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు.

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు అనేక చోట్ల కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధాన్యం, మక్కలు, జొన్నలు తడిసి ముద్దయ్యాయని, కొనే నాథుడు లేక రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “చివరి గింజ వరకు కొంటామని” చెప్పి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, తన చేతగానితనాన్ని కేంద్రం మీదకు నెడుతోందని విమర్శించారు. రైతుల హక్కుల కోసం బిజెపి చేపట్టిన ‘రైతు గోస – బిజెపి భరోసా’ యాత్ర నిర్మల్ (సారంగపూర్) తో ముగిసినా.. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం ఆగదని హెచ్చరించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి, హౌస్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ప్రధాని నరేంద్ర మోదీ గారు ఈ దేశంలో అవినీతి రహిత, ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ సరికొత్త రికార్డు సృష్టించారని కొనియాడారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారతదేశం ఆర్థికంగా దూసుకుపోతూ త్వరలోనే మూడో స్థానానికి చేరబోతుందని, మోదీ గారి దార్శనికతతో ‘వికసిత్ భారత్’ సాధించి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు కేంద్రం గత 12 ఏళ్లలో సుమారు రూ. 13 లక్షల కోట్లు కేటాయించిందని.. ప్రతినెలా 5 కిలోల ఉచిత బియ్యం, జాతీయ రహదారులు, ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బీబీనగర్ ఎయిమ్స్ (ూ××మీ), వరంగల్–ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, జన్ ధన్ ఖాతాలు ఇవన్నీ మోదీ గారి వల్లే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు.

కార్యకర్తల శ్రమ, త్యాగాలు, ఎందరో సీనియర్ నాయకుల త్యాగాలతో నిర్మితమైన బిజెపి.. క్రమశిక్షణ గల ‘క్యాడర్ బేస్’ పార్టీ నుండి నేడు ప్రజల్లోకి దూసుకెళ్లి ‘మాస్ బేస్’ పార్టీగా అవతరిస్తోందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల విసిగిపోయిన యువత, మహిళలు, ఐటీ ఉద్యోగులు, విద్యావంతులు ఒక కొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, ఆ నమ్మకమే బిజెపి అని తెలిపారు.

రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ఇక్కడ కూడా “డబుల్ ఇంజన్ సర్కార్” ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా నుంచే కార్యకర్తలంతా విభేదాలు పక్కనపెట్టి, సమన్వయంతో ఒక బృహత్తర లక్ష్యంతో కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులను కోరుతూ.. “భారత్ మాతా కీ జై”, “జై శ్రీరామ్” నినాదాలతో ప్రసంగాన్ని ముగించారు.



# కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్దరామయ్య రాజీనామా

బెంగళూరు మే 28.:కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్దరామయ్య రాజీనామా చేశారు. ఉపముఖ్యమంత్రి ఐఖ శివకుమార్‌తో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్దరామయ్య తన రాజీనామాను సమర్పించారు. ప్రస్తుతం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ బెంగళూరులో లేనందున గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్ రాజీనామా పత్రాన్ని స్వీకరించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం తన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు గవర్నర్ వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత సిద్దరామయ్య రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారు. తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సిద్దరామయ్య కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు తాను రాజీనామా చేసినట్లు ప్రకటించారు. గవర్నర్ బెంగళూరు తిరిగి వచ్చిన తర్వాత రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు.

నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చాను సిద్ధరామయ్య

రాజీనామా సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిద్ధరామయ్య భావోద్వేగానికి గురయ్యారు. తాను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చానని సిద్ధరామయ్య చెప్పారు. సీఎం అవుతానని కలలో కూడాఅనుకోలేదన్నారు. తన కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరని ఆయన వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని నమ్ముతానని తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగాలని కోరుకుంటానని వెల్లడించారు. అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నారు. తాను రాజ్యాంగాన్ని గౌరవిస్తానని చెప్పారు.

“నేను ముఖ్యమంత్రి పదవికి రాజ్‌భవన్‌లో రాజీనామా సమర్పించాను. గవర్నర్ ప్రస్తుతం బెంగళూరులో లేరు . కాబట్టి, నా రాజీనామా పత్రాన్ని వారి కార్యాలయంలో ఆయన కార్యదర్శికి అందజేశాను. ఆ తర్వాత వారు తీసుకునే నిర్ణయానికి సంబంధించిన విధానం వారి ఇష్టం. కానీ ఒకసారి ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన తర్వాత దాన్ని ఆమోదించి తదుపరి ముఖ్యమంత్రికి అవకాశం కల్పించడం వారి బాధ్యత. నా రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. మా పార్టీ (కాంగ్రెస్) 135o1 స్థానాలను గెలుచుకుంది. దీనికి తోడు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా మా ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. కాబట్టి మాకు సంపూర్ణ మెజారిటీ ఉంది. అందువల్ల రాజ్యాంగబద్ధంగా తదుపరి ముఖ్యమంత్రికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేయాలనుకుంటున్నాను. అధిష్ఠానం సూచనలతో రాజీనామా చేశాను. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు ధన్యవాదాలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవలందించే అవకాశం వచ్చింది. రాజ్యాంగమే మా ధర్మం ప్రజలే మా దేవుళ్లు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చాను. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. నా కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్ పార్టీలో చేరాను. పార్టీలో చేరినప్పటి నుంచి కాంగ్రెస్ నన్ను ఆదరించింది. సీఎంగా, ఎల్‌వోపీగా రెండుసార్లు సేవలందించాను. ఏడు కోట్ల కన్నడ ప్రజలకు సేవలందించాను. నేను రాజ్యాంగాన్ని గౌరవిస్తాను. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చే యత్నం చేశాను. మేనిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చాను. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారంటీలు నెరవేర్చాను. శాసనసభలో మాకు పూర్తి మెజారిటీ ఉంది. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. తలసరి ఆదాయంలో కర్ణాటక అగ్రస్థానంలో ఉంది. జీఎస్టీ వసూళ్లలో కర్ణాటక రెండో స్థానంలో ఉంది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశం లేదు. రాజ్యసభకు వెళ్లాలని అధిష్ఠానం సూచించింది. రాజ్యసభకు వెళ్లబోనని హైకమాండ్‌కు చెప్పా. కర్ణాటకలో ఎమ్మెల్యేగానే కొనసాగుతా. రాజకీయాల్లో క్రియాశీలకంగానే ఉంటా. నా ఆదర్శాల విషయంలో ఎప్పుడూ రాజీపడను. తదుపరి ముఖ్యమంత్రిని శాసన పక్షం, హై కమాండ్? నిర్ణయిస్తుందన్నారు.

# 20వ వార్డులో నీటి సమస్యను పరిష్కరించాలి

## -కౌన్సిలర్ విజయ రాజు




**జహీరాబాద్ మే 28 ప్రజా బలం ప్రతినిధి :** జహీరాబాద్ మున్సిపల్ లో ప్రజల సమస్యలను తీర్చవలసిన మున్సిపల్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని 20వ వార్డు కౌన్సిలర్ విజయ రాజు ఆరోపించారు. గురువారం మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు కేవలం అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ల వార్డులలోనే అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. 20వ వార్డు అల్లిపూర్ పరిధిలో గత 20 రోజుల క్రితం అగస్టిన్ పాస్టర్ చర్చ్ ,వెంకటేశ్వర్ కాలనీ వద్ద గల బోరు మోటర్ కాలిపోగా

మున్సిపల్ సిబ్బంది మరమ్మత్తు చేసుకొని తీసుకొస్తామని చెప్పి మోటార్ను తీసుకొని వెళ్లి 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు మోటార్ను బిగించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. దీంతో కాలనీలో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .ఇదే విషయమై సమస్యను పరిష్కరించాలని వార్డ్ కౌన్సిలర్ విజయరాజు మున్సిపల్ ఇంజనీర్ విభాగానికి చెందిన అధికారులను అడగగా చైర్మన్ ఆదేశాలిస్తేనే మోటర్ బిగిస్తామని చెప్పడం సరైంది కాదన్నారు.

తమ వార్డుపట్ల పక్షపాతం చూపకుండా తొందరగా సమస్యను పరిష్కరించి వార్డులో ప్రజల నీటి కష్టాలను తొలగించాలని వార్డు కౌన్సిలర్ విజయ రాజు డిమాండ్ చేశారు. లేనియెడల వార్డు ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామన్నారు.

# మోడీ నివాళి



న్యూఢిల్లీ, మే 28 విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత సీఎం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళి అర్పించారు. పేద, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ పని చేశారని కితాబునిచ్చారు. ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం పేదల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని అన్నారు. చిత్ర పరిశ్రమకు ఎన్టీఆర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని మోదీ కొనియాడారు. ఎన్టీఆర్ జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ కన్న కలలను సాకారం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళి

హైదరాబాద్ , మే 28

: టీడీపీ వ్యవస్థాపకులు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, మాజీ సీఎం నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ఆయనకు నివాళి అర్పించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు గురువారం ఉదయం 6 గంటలకు చేరుకున్న ఆయన... తాత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నేలపై నిశ్శబ్దంగా కూర్చుని ధ్యానం చేశారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారుజూనియర్ ఎన్టీఆర్ రావడంతో ఫ్యాన్స్ ఘాట్ వద్దకు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ అభిమాని ఎన్టీఆర్‌కు చెయ్యి ఇవ్వబోయి కింద పడ్డాడు. భద్రతా సిబ్బంది అతన్ని పక్కకు లాగేసేందుకు యత్నించగా ఎనీఆర్ సదరు అభిమానికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు కూడా ఘాట్ వద్దకు చేరుకుని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఆ ఆశయంతోనే కూటమి ప్రభుత్వం

దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు. ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళు తున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

5 కోట్లు ఇచ్చిన వేమిరెడ్డి దంపతులు

మరావతిలో జరుగుతున్న టీడీపీ మహానాడుకు తొలిరోజే విరాళాల వెల్లువ కురిసింది. పార్టీకి ఆర్థికంగా అండగా నిలుస్తూ పలువురు నేతలు భారీ మొత్తంలో విరాళాలు ప్రకటించారు. ముఖ్యంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన భార్య, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రూ. 5 కోట్ల భారీ విరాళం ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించారు. వీరి ప్రకటన మహానాడులో ప్రధాన హైలైట్‌గా నిలిచింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ క్లస్టర్ నెం.3 మహానాడులో పాల్గొనగా, ప్రశాంతి రెడ్డి మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మహానాడులో పాల్గొన్నారు. తొలిరోజు మహానాడు ముగిసేసరికి పార్టీకి సుమారు రూ. 12 కోట్ల విరాళాలు అందాయి. వేమిరెడ్డి దంపతుల తర్వాత ఎంపీ సానా సతీష్ రూ. 1.5 కోట్లు ప్రకటించారు. అలాగే మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, భాష్యం రామకృష్ణ తలో కోటి రూపాయల చొప్పున విరాళం అందించారు. మరోవైపు, మహానాడులో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలపై 48 మంది నేతలు ప్రసంగించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు సూపర్ పవర్‌లా పనిచేస్తున్నాయని, దీనిని చూసి గొడ్డలి పార్టీ (వైసీపీ) ఓర్వలేక దుష్ప్రచారం చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. మహానాడు కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఏ పేదవాడి ఇంటికి వెళ్లి చూసినా సూపర్ సిక్స్ పవర్ తెలుస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిస్తూ, "తల్లికి వందనం" కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందించామని, గత ప్రభుత్వం కేవలం 42 లక్షల మందికే ఈ పథకాన్ని పరిమితం చేసిందని తెలిపారు. "అన్నదాత సుఖీభవ" ద్వారా 46.85 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు ఇచ్చామని, ఏడాదికి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు."స్త్రీశక్తి" పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 63 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. "దీపం-2" ద్వారా 4 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తుంటే లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు."యువగళం" ద్వారా రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, 24 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని ప్రశాంతి రెడ్డి తెలిపారు. డీఎస్సీ నియామకాలు, పరిశ్రమల ఏర్పాటు, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలతో యువతకు భవిష్యత్‌పై భరోసా కల్పిస్తున్నామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# లక్షద్వీప్కు చేరుకున్న నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్ నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. గురువారం నాడు లక్షద్వీప్ కు చేరుకున్నాయి. ప్రస్తుతం ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్ బంగాళాఖాతంలో మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26నే కేరళంకు చేరాల్సి ఉండగా కొద్దిగా ఆలస్యమవుతోంది. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న కేరళం తీరాన్ని తాకుతాయి. ఆ తర్వాత వారం రోజుల్లో తెలుగు రాష్ట్రాలకు విస్తరిస్తాయి

# భారత రత్న ఇవ్వాలి,మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

విజయవాడ, మే 28 చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని చెప్పారు.

మహానాడులో చంద్రబాబు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి, దేశానికి విశేష సేవలు అందించిన ఎన్టీఆర్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని మహానాడులో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగానే మహిళలకు 33 శాతం సీట్ల ప్రకటనను నారా లోకేశ్ చేశారని చంద్రబాబు తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనేది టీడీపీ సిద్ధాంతమని... ఎన్టీఆర్ ఇచ్చిన ఆ సిద్ధాంతం శాశ్వతంగా కొనసాగుతుందని చెప్పారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప చరిత్రలో మరెవరికీ సాధ్యం కాలేదని అన్నారు. సినీ చరిత్రలో ఎన్టీఆర్ కు ప్రత్యామ్నాయం లేదని... ఆయన చేసిన పాత్రలు మళ్లీ చేయాలంటే ఆయనే మళ్లీ పుట్టాలని వ్యాఖ్యానించారు.

ఎన్టీఆర్ అందరికీ ఆరాధ్యం

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు రెండో రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రసంగిస్తూ... దివంగత ఎన్టీఆర్ కు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్ అందరికీ ఆరాధ్య దైవమని ఆయన అన్నారు. పార్టీ గురించి 1982 మార్చి 28న ఆదర్శ్ నగర్ లో ఎన్టీఆర్ ప్రకటన చేశారని చెప్పారు.

అప్పుడు ఎన్టీఆర్ వద్దకు పెద్ద పెద్ద వాళ్లు ఎవరూ రాలేదని... కేవలం సామాన్యులు మాత్రమే అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఎండలు, తుపానులను లెక్క చేయకుండా 7 నెలల పాటు యాత్ర చేశారని... తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని చెప్పారు. అప్పట్లో ఎన్టీఆర్ ఏ సినిమా తీసినా 300 రోజులు ఆడేదని బుచ్చయ్య చౌదరి తెలిపారు. అలాంటి రోజుల్లోనే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని... ఎన్నో సమస్యలు ఉన్నా నీతివంతమైన పాలన సాగించారని కితాబునిచ్చారు. శ్రీశైలం ప్రాజెక్టును తాగు, సాగునీరు ఇచ్చే విధంగా తెలుగుగంగకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే, మిగులు జలాల పేరుతో తెలుగుగంగను అడ్డుకునేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎన్టీఆర్ పై రాజశేఖర్ రెడ్డి అవినీతి ఆరోపణలు చేశారని... కానీ, కోర్టుకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను దేశం ఆదర్శంగా తీసుకుందని చెప్పారు. రాష్ట్ర స్థితిని, గతిని మార్చిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని బుచ్చయ్య చౌదరి కొనియాడారు. నారా లోకేశ్ గురించి మాట్లాడుతూ... పులి కడుపున పులే పుడుతుందని అన్నారు. పెద్ద పులి సాధువు అయితే... చిన్న పులి ఉగ్రనరసింహమని వ్యాఖ్యానించారు.

ఉగ్రనరసింహుడి దెబ్బకు గొడ్డలి పార్టీ పారిపోయిందని ఎద్దేవా చేశారు. దేశానికే లోకేశ్ దిక్సూచిగా మారే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ తీవ్రంగా శ్రమిస్తున్నారని కితాబునిచ్చారు. కాంగ్రెస్ ను మట్టికరిపించారనే అక్కసుతో ఎన్టీఆర్ కు భారతరత్న, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డులు ఇవ్వలేదని విమర్శించారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎన్టీఆర్ కు భారతరత్న వచ్చేలా కృషి చేద్దామని అన్నారు.

# వినూత్న నిర్ణయాలతో విజయ్...



చెన్నై, మే 28, విజయ్ సినిమాలు విడుదలయితే తమిళనాడులో సరికొత్త రికార్డులు నమోదవుతాయి. బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త వసూళ్లు సాధ్యమవుతాయి. కానీ, రీల్ లైఫ్ నుంచి రియల్ లైఫ్ కి వచ్చిన తర్వాత.. ముఖ్యమంత్రిగా మారిపోయిన తర్వాత విజయ్ తన స్టైల్ పూర్తిగా చేంజ్ చేసుకున్నారు. మేకోవర్ నుంచి మొదలు పెడితే పాలిటిక్స్ వరకు అన్నిట్లో గేమ్ చేంజింగ్ పర్సన్ అయిపోయారు. తమిళనాడులో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు విజయ్ ని మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి. విజయ్ ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాలు సంచలనంగా మారాయి. ముఖ్యంగా కోయంబత్తూరు బాలిక ఘటనలో విజయ్ స్పందించిన తీరు యావత్ దేశాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. క్షణాల్లో విజయ్ తీసుకున్న నిర్ణయం బాలిక కుటుంబానికి న్యాయం చేసింది. అంతేకాదు ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు జైలు పాలయ్యేలా చేసింది.. ఇలా చెప్పుకుంటూ పోతే విజయ్ చేస్తున్న పరిపాలన.. తీసుకుంటున్న నిర్ణయాలు అచ్చం సినిమాల మాదిరిగానే ఉన్నాయి.తాజాగా విజయ్ తన రాష్ట్ర రైతులకు శుభవార్త చెప్పారు.. వారందరి సంక్షేమమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించిన 50 వేల వరకు రుణాలను పూర్తిగా మాఫీ చేస్తున్నట్టు విజయ్ ఉత్తర్వులు జారీ చేశారు. సాకార బ్యాంకులో గత ఏడాది మే 1 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 28 వరకు రుణాలు తీసుకున్న వారందరికీ ఇది వర్తిస్తుందని విజయ్ స్పష్టం చేశారు.ఇంతటితోనే విజయ్ ఆగిపోలేదు. లక్ష రూపాయలు, అంతకు పైన రుణాలను ఐదు విభాగాలుగా విభజించి.. 20000, 15000, 10000, 5000 చొప్పున రుణాలను మాఫీ చేస్తున్నట్టు విజయ్ ప్రకటించారు. తద్వారా రైతుల మీద ఉన్న రుణ భారాన్ని తగ్గిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. తమిళనాడు రైతులకు విజయ్ తీసుకున్న నిర్ణయం ఎంతగానో ఉపయోగకరంగా ఉండనుంది. అంతేకాదు వారికి వ్యవసాయంలో మెరుగైన ఉత్పత్తి సాధించడానికి.. దోహదం చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.ఇటీవల డిఎంకె అధినేత స్టాలిన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విజయ్ ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగా.. నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అయితే వీటిపై విజయ్ ఇంతవరకు స్పందించలేదు. కేవలం తన చేతల ద్వారా మాత్రమే స్టాలిన్ వ్యాఖ్యలకు సమాధానం చెబుతున్నారు. అన్నట్టుగానే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారు. తద్వారా తాను మాటల ముఖ్యమంత్రిని కాదని.. చేతల ముఖ్యమంత్రినని నిరూపించుకుంటున్నారు విజయ్.

# షర్మిళకు రాజ్యసభ..




కడప, మే 28, దేశవ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికల సందడి కనిపిస్తోంది. పది రాష్ట్రాల నుంచి 24 మంది ఎంపీలు పదవీ విరమణ చేస్తున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపికకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ నుంచి నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనుండగా.. ఆ పదవులన్నీ కూటమి ఖాతాలోనే పడనున్నాయి. మరోవైపు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు సైతం రాజ్యసభ పదవి ఖాయమని ప్రచారం నడుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రాజశేఖరరెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ వైపునకు తిప్పేందుకు షర్మిల కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ప్రధానంగా ఆమెను కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎంపిక చేస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతానికి ఆమెకు సానుకూలమైన వాతావరణం ఉన్నట్లు తెలుస్తోంది.కర్ణాటక నుంచి ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ఆ మూడు పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం పదవీ విరమణ చేయనున్నారు. అయితే కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆశిస్తున్నారు. అయితే సిద్ధరామయ్య వర్గం దానిని అడ్డుకుంటోంది. మద్యేమార్గంగా మల్లికార్జున్ ఖర్గేకు ముఖ్యమంత్రి పదవి అప్పగించి.. రాజ్యసభకు సిద్ధరామయ్యకు పంపిస్తారని తెలుస్తోంది. మరో రెండు రాజ్యసభ పదవుల్లో ఒకటి షర్మిల కు ఖాయం చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. అటు డీకే శివకుమార్ వర్గం సైతం షర్మిలకు మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు షర్మిల. కానీ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. విలీన సమయంలోనే షర్మిలకు గట్టి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తరుపున రాజ్యసభ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సమాచారం. ఇప్పుడు దాని ప్రకారం కర్ణాటక నుంచి షర్మిలను ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఈ విషయంలో రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. షర్మిలకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులను మరింతగా ఆకర్షించవచ్చున్నది కాంగ్రెస్ ఆలోచన. వచ్చే ఎన్నికల నాటికి ఏపీలో సైతం ఓట్ల పరంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలంటే.. షర్మిల నాయకత్వాన్ని మరింత పెంచాలని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# టీడీపీకి గేమ్ ఛేంజర్ కానున్న మహిళా రిజర్వేషన్

విజయవాడ, మే 28,మహానాడు వేదికగా టీడీపీ చరిత్రాత్మక ప్రకటన చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండానే.. మహిళలకు 33 శాతం సీట్లు ఇవ్వబోతున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మహానాడులో తీర్మానం చేశారు. ఈ ఒక్క ప్రకటన.. ఏపీ రాజకీయాన్ని ఎలా మార్చబోతోంది. విపక్షాలకు ఒక రకంగా ఇది టీడీపీ విసిరిన సవాల్ అనుకోవచ్చా.. ఇప్పుడు వైసీపీ స్టాండ్ ఎలా ఉండే అవకాశం ఉంది..మహానాడు మొదటిరోజే చరిత్రలో నిలిచే పోయే సంఘటన కనిపించింది. గతానికి భిన్నంగా హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. పూర్తిగా డిజిటల్ వేదికపై మీటింగ్స్ నిర్వహిస్తోంది. స్త్రీశక్తి అనే థీమ్‌తో ఈసారి మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. మహిళా సాధికారత, యువత పాత్ర, సామాజిక సమతుల్యత లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలను రూపొందించింది. ఐతే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహానాడు వేదిక నుంచి నారా లోకేష్.. భారీ అనౌన్స్‌మెంట్ చేశారు. మహిళల కోసం టీడీపీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని మహానాడు వేదికపై నుంచి ప్రకటించారు. మహిళా రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా.. భవిష్యత్‌లో అన్ని ఎన్నికల్లో మహిళలకు 33శాతం సీట్లు రిజర్వ్ చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఇదే ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్ అవుతోంది.ఎన్నికల టైమ్‌లో చాలా పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడతాయని.. ఐతే ఎలక్షన్స్ తర్వాత మహిళలను మర్చిపోతాయని.. టీడీపీ విధానం.. నినాదం రెండూ మహిళల అభ్యున్నతే అన్నారు లోకేశ్. మహిళల విషయంలో గతంలో టీడీపీ చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తే.. చంద్రబాబు సీఎంగా విద్యా సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఇప్పుడు పార్టీ అభ్యర్థుల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడంతో టీడీపీ మరో ముందుడుగు వేసింది. టీడీపీ నిర్ణయం అమల్లోకి వస్తే.. పొలిటికల్‌గా గేమ్‌ఛేంజర్‌గా మారే అవకాశాలు క్లియర్‌గా కనిపిస్తున్నాయ్. నెక్స్ట్ ఎన్నికల్లో సైకిల్ పార్టీకి అతి పెద్ద ఆయుధంగా మారే అవకాశం ఉంటుంది. ఐతే అటు టీడీపీ ఒక్క స్టేట్‌మెంట్‌తో.. విపక్షాలకు సవాల్ విసిరినట్లు కూడా అయింది. ఇది రాజకీయాన్ని మలుపు తిప్పే అవకాశాలు లేకపోలేదనే చర్చ జరుగుతోంది.రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండా.. మహిళలకు 33శాతం సీట్లు ఇస్తే మాత్రం.. దేశ రాజకీయాల్లోనే టీడీపీ ప్రత్యేక స్థానంలో ఉంటుంది. ప్రకటనల సంగతి ఎలా ఉన్నా.. జాతీయ స్థాయిలో ఏ పార్టీ కూడా మహిళలకు కచ్చితంగా 33శాతం టికెట్లు ఇవ్వడం లేదు. చాలా పార్టీలు 10 నుంచి 18శాతం మాత్రమే ఇస్తున్నాయ్.

ఇదంతా ఎలా ఉన్నా.. ఇప్పుడు టీడీపీ చేసిన ప్రకటన వైసీపీని టార్గెట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయ్. మహిళలకు సీట్ల కేటాయింపు విషయంలో ఆ పార్టీలు ఇదే దారిలో ప్రయాణించాల్సి ఉంటుంది. వాళ్లు కూడా 33శాతం సీట్ల కేటాయింపునకు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. . చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించే వీలుగా ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. మూడింట రెండు వంతు మెజారిటీ లేక వీగిపోయింది ఈ బిల్లు. అయితే ఈ బిల్లు ఇప్పుడు మరోసారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ మహిళా బిల్లు పై గట్టిగానే మాట్లాడుతున్నారు. జాతీయస్థాయిలో మిగతా రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ తరుణంలో మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై సంచలన నిర్ణయం తీసుకుంది తెలుగుదేశం పార్టీ. బిల్లు ఆమోదంతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33 శాతం మహిళలకు టిక్కెట్లు ఇస్తామని ప్రకటించింది తెలుగుదేశం.స్త్రీ శక్తి థీమ్ తో సాగిన మహానాడు లో అదే మహిళలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు నారా లోకేష్. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. అంటే వచ్చే ఎన్నికల్లో దాదాపు 50 మంది మహిళా ఎమ్మెల్యేలు సభకు రానున్నారు అన్నమాట. ఇప్పటికే నాయకులు తమ మహిళా వారసులను రంగంలోకి దించారు. పార్టీతో పాటు పాలనలో భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఇప్పుడు మహానాడు వేదికగా యువరాజు లోకేష్ ప్రకటనతో సీనియర్ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మహానాడు వేదికపై పెద్ద చర్చ నడిచింది. అయితే చాలామంది నేతలు కుమార్తెలు లేకపోవడంతో కోడళ్లను రంగంలోకి దించేందుకు అక్కడి నుంచే ప్రణాళిక మొదలుపెట్టారు. మొత్తానికైతే మహానాడు వేదికగా తొలి రోజు ఒక సంచలన నిర్ణయం వెలువడటం నిజంగా గొప్ప విషయమే.దీంతో రాజకీయ సమీకరణాలే మారిపోతాయ్.

టీడీపీ చేసిన ఒక్క ప్రకటన.. ఆ పార్టీ విధానాలకు అనౌన్స్‌మెంట్‌లా మాత్రమే కాదు.. రాజకీయాన్ని మార్చబోయే అస్త్రంగా కనిపిస్తోంది.

మిగతా పార్టీల రియాక్షన్ ఎలా ఉంటుంది.. ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి

# భారంగా మారుతున్న పోలవరం పునరావాసం

ఏలూరు, మే 28 ఆంధ్రప్రదేశ్లో నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకమైన జల ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. సాగునీరు, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి అవసరాలను తీర్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. అయితే ప్రాజెక్టు నిర్మాణం ఎంత ముఖ్యమో, దాని ప్రభావిత ప్రాంతాల్లో పునరావాసం అంతకంటే పెద్ద సవాలుగా మారుతోంది.పోలవరం ప్రాజెక్టు కారణంగా అనేక గ్రామాలు ముంపు ప్రాంతాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు తమ ఇళ్లు, భూములు కోల్పోయే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తరతరాలుగా నివసిస్తున్న ప్రాంతాలను విడిచి వెళ్లాల్సి రావడంతో బాధిత కుటుంబాల్లో ఆందోళన పెరుగుతోంది. తమ జీవన విధానం పూర్తిగా మారిపోతుందనే భయం కూడా వారిలో కనిపిస్తోందిప్రభుత్వం పరిహారం, ఇళ్ల స్థలాలు, పునరావాస కాలనీలు కల్పిస్తున్నప్పటికీ అనేక మంది ఇంకా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భూముల విలువకు సరిపడా పరిహారం అందడం లేదని కొందరు చెబుతుంటే, కొత్త ప్రాంతాల్లో మౌలిక వసతులు సరిగా లేవని మరికొందరు అంటు న్నారు. తాగునీరు, రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి సదుపాయాలు పూర్తి స్థాయిలో లేక ఇబ్బందులు ఎదురవుతు న్నాయని స్థానికులు చెబుతున్నారు. వ్యవ సాయం మీద ఆధారపడే కుటుంబాలకు పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. పంట భూములు కోల్పోవడంతో జీవనోపాధి దెబ్బతింటోంది.

కొత్త ప్రాంతాల్లో తిరిగి వ్యవసాయం ప్రారంభించడం అంత సులభం కాకపోవడంతో కొందరు ఇతర ఉపాధి మార్గాలను వెతుక్కోవాల్సి వస్తోంది. దీంతో ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని బాధితులు చెబుతున్నారు.పోలవరం వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి అవసరమే అయిన ప్పటికీ, ప్రభావిత కుటుంబాల భవిష్యత్తును కూడా సమానంగా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడు తున్నారు. కేవలం డబ్బు చెల్లించడం కాకుండా, స్థిరమైన జీవనోపాధి కల్పించడం ముఖ్యమని సూచిస్తున్నారు.అలాగే ప్రాజెక్టు ప్రాంత ప్రజలతో నిరంతరం చర్చలు జరపడం అవసరమనిసామాజిక వర్గాలు చెబుతున్నాయి. వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారాలు చూపితే వ్యతిరేకత తగ్గే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అధికారులు, ప్రజల మధ్య సమన్వయం లేకపోతే వివాదాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు.ఇటీవల పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం అవుతున్న నేపథ్యంలో పునరావాస అంశం మరోసారి చర్చనీ యాంశంగా మారింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే రాష్ట్రానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది.

కానీ పునరావాసం సమర్థంగా అమలు కాకపోతే బాధితుల్లో అసంతృప్తి కొనసాగుతుందని విశ్లేషకులు అభిప్రాయం దుతున్నారు మొత్తానికి పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకమైనదే అయినప్పటికీ, ప్రభావిత ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతినకుండా చూడటం కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇచ్చినప్పుడే ఇలాంటి భారీ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో విజయవంతమ వుతాయని చెబుతున్నారు.

# హనుమంత వాహనంపై శ్రీ గోవిందరాజస్వామి దివ్య విహారం

## భక్తులకు అభయప్రదానం చేసిన గోవిందుడు

## చెక్కభజనలు, కోలాటాలతో మారుమోగిన తిరుపతి వీధులు

## బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన గురువారం ఉదయం 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు హనుమంత వాహనంపై దివ్యమంగళ స్వరూపంతో భక్తులకు దర్శనమిచ్చి అభయప్రదానం చేశారు.భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకుని పరవశించారు.త్రేతాయుగంలో శ్రీరాముడికి పరమభక్తుడిగా వెలుగొందిన హనుమంతుడు భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా నిలిచాడు. బుద్ధి, బలం, ధైర్యం, ఆరోగ్యం, నిర్భయత్వం, వాక్పటిమ హనుమత్స్మరణతో సిద్ధిస్తాయని పురాణాలు వివరిస్తున్నాయి. అందుకే స్వామివారు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు శరణాగతి మహిమను చాటిచెప్పారు.అనంతరం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు చేశారు.

# కొత్త విమానశ్రయాలకు రెడీ

కాకినాడ, మే 28,ఏపీలో కొత్తగా ఎయిర్‌పోర్ట్‌లకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చిన సంగతి తెలిసిందే. కాకినాడ జిల్లాలో కూడా కొత్తగా ఎయిర్‌పోర్ట్‌ను ప్లాన్ చేయగా.. తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు ప్రతిపాదించారు. తాజాగా విమానాశ్రయం సాధ్యతపై ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నివేదిక కోరింది. దీంతో కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎయిర్‌పోర్ట్ అంశంపై సమగ్ర సమాచారంతో ఓ నివేదికను సిద్ధం చేసి పంపించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఏడు ఎయిర్‌పోర్ట్‌లను ప్లాన్ చేసింది. ఇప్పటికే ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపించగా.. ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. ఈ ఏడు విమానాశ్రయాల్లో కాకినాడ జిల్లాలో ప్లాన్ చేసిన ఎయిర్‌పోర్ట్ భూముల కేటాయింపునకు సంబంధించి కాస్త గందరగోళం ఏర్పడింది. తుని-అన్నవరం మధ్య ఏర్పాటు చేయాలని భావించారు.. ఆ తర్వాత పాయకరావుపేట తుని మధ్యలో అంటూ ప్రచారం జరిగింది. అయితే మళ్లీ తుని-అన్నవరం మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తాజాగా ఈ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి అప్డేట్ వచ్చింది.ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది. తుని-అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుల్ని కోరింది. భూసేకరణకు సంబంధించి వివరాలు అడిగారు. ప్రభుత్వ భూముల లభ్యత, ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదించిన చోటి నుంచి రోడ్డు ఎంత దూరంలో ఉంది. నీళ్లు, విద్యుత్ సహా మిగిలిన సౌకర్యాలు ఉన్నాయా.. భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, రికార్డులు వంటి అంశాలపై నివేదిక కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే రంగంలోకి దిగి వివరాలు సేకరించి నివేదికను అందించనున్నారు.కాకినాడ జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన వచ్చిన సమయంలో తుని-అన్నవరం మధ్య తొండంగి మండలం బెండపూడి, పీఈ చిన్నాయిపాలెం మధ్య ప్లాన్ చేశారు. కొత్త విమానాశ్రయానికి అవసరమైన భూమిని కూడా గుర్తించారు. అలాగే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రాథమికంగా ఓ నివేదికను అందజేశారు. కోల్‌తా-చెన్నై నేషనల్ హైవే 16కు ఆనుకుని, అన్నవరం రైల్వేస్టేషన్‌కు మూడు కిలోమీటర్ల సమీపంలో స్థలాన్ని గుర్తించారు.

2024లో అప్పటి కాకినాడ జిల్లా కలెక్టర్ పీ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నివేదికను అందజేశారు.. ఆ తర్వాత మళ్లీ ఈ కొత్త ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలపై క్లారిటీ రాలేదు.. తాజాగా మరోసారి వివరాలు కోరారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే.. ఎయిర్ కార్గో ద్వారా కాకినాడ పోర్టు నుంచి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కంపెనీల నుంచి ఎగుమతులు చేయొచ్చంటున్నారు.

# వైద్య మంత్రి ఇలాకాలో ఉచిత వైద్య సేవలు

అనంతపురం, మే 28 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పనిలో ఉంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రుల్లో అవసరమైన యంత్రాలు, పరికరాలను ఏర్పాటు చేస్తోంది. వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సొంత నియోజకవర్గం ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి 21 రకాల యంత్రాలు, పరికరాలు మంజూరయ్యాయి. మంత్రి చొరవ తీసుకోవడంతో వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల పరీక్షలు, శస్త్రచికిత్సలను పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చేయించుకోవచ్చని చెబుతున్నారు అధికారులు.ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో ఫుల్లీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ అనలైజర్ యంత్రం అందుబాటులోకి వచ్చింది. రక్తం, మూత్రం శాంపిల్స్‌ను సేకరించి తక్కువ సమయంలోనే రిపోర్ట్ అందిస్తారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ పరీక్షలు చేయొచ్చు. ఈ ఆస్పత్రిలో ప్రతిరోజూ 40 నుంచి 50 మందికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తున్నారు. ధర్మవరం ఆస్పత్రిలో చేసే 20 రకాల పరీక్షలు ప్రైవేట్ ల్యాబ్‌లో చేయిస్తే రూ.2,500 నుంచి రూ.4 వేల వరకు ఖర్చవుతుంది. అదే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవలు పూర్తిగా ఉచితం.అలాగే ఫోర్ ప్రోబ్ అల్ట్రా సోనోగ్రామ్ విత్ కలర్ డాప్లర్ యంత్రం కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. కిడ్నీలు, లివర్, గాల్ బ్లాడర్, పాంక్రియాస్ వంటి సమస్యల్ని గుర్తిస్తుంది. ఫ్యాటీ లివర్, కిడ్నీలో రాళ్లు, గాల్ బ్లాడర్‌లో రాళలు, అపెండిసైటిస్, గుండెకు సంబంధించిన సమస్యల్ని తెలుసుకోవచ్చు. ఈ యంత్రం ద్వారా మహిళలకు గర్భసంచికి సంబందించిన సమస్యలు, గర్భిణుల్లో బిడ్డ గుండె పనితీరును తెలుసుకోవచ్చంటున్నారు.డబుల్ పంచ్ ల్యాప్రోస్కోపీ మెషిన్ కూడా అందుబాటులోకి వచ్చింది. సాధారణ శస్త్రచికిత్సలు, అపెండిక్స్ తొలగింపు, హెర్నియాను బాగు చేయడం, పిత్తాశయంలో రాళ్లు తొలగించవచ్చంటున్నారు. ఆయా ఆపరేషన్లు బయటకు చేయించుకోవాలంటే రూ.30వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతుంది.. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో మాత్రం పూర్తిగా ఉచితంగానే ఆపరేషన్లు చేస్తున్నారు. ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చిన కొత్త యంత్రాలు, వైద్య పరికరాలు ప్రజలకు అందబాటులోకి వచ్చాయన్నారు సూపరిండెంటెంట్ వైద్య సేవల్ని 24 గంటలు అందిస్తున్నామని.. ఆపరేషన్లు చేస్తున్నామన్నారు.

పుట్టపర్తికి వరుస వరాలు

మరోవైపు శ్రీసత్యసాయి జిల్లాకు ప్రభుత్వం వరుసగా శుభవార్తలు వినిపిస్తోంది, సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో డీఆర్‌డీవో ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ యుద్ధ విమాన తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మే 15న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగనున్నట్లు సమాచారం. ఈ ప్లాంట్‌లో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు తయారు చేస్తారు. ఈ ప్లాంట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీఆర్‌డీవోకు 600 ఎకరాల భూమిని కేటాయించింది. మరో 400 ఎకరాలను త్వరలోనే కేటాయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2029 నాటికి ఈ ప్లాంట్ ప్రారంభించాలనే ఉద్దేశంతో అధికారులు చర్యలు చేపడుతున్నారు.మరోవైపు శ్రీసత్యసాయి జిల్లాను ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ హబ్‌గా అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే పాలసముద్రం వద్ద భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ రూ.500 కోట్లతో డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. మడకశిరలో కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ డిఫెన్స్ ఎనర్జిటిక్స్ తయారీ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఇప్పుడేమో శ్రీసత్యసాయి జిల్లాలో రూ.51 వేలకోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఏపీ స్టేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. మంత్రివర్గం ఆమోదం అనంతరం ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది.

# పంచాయితీలకు నిధుల వరదేనా

మెదక్, మే 28 గ్రామపంచాయతీలు ఆర్థికంగా బలంగా ఉంటేనే దేశం బాగుంటుంది. ఎందుకంటే మన దేశానికి పల్లెలే పట్టు కొమ్మలు కాబట్టి. దురదృష్టవశాత్తు గ్రామీణ ప్రాంతాలను ఇప్పటికి ప్రభుత్వాలు కేవలం ఆదాయం వచ్చే వనరులుగానే చూస్తున్నాయి. ఆదాయాన్ని తీసుకొని అంతంతమాత్రంగా కేటాయింపులు జరుపుతూ.. అభివృద్ధి విషయంలో శీత కన్ను ప్రదర్శిస్తున్నాయి. అందువల్లే గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా పోతున్నాయి. తెలంగాణలో గడచిన పది సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీలపై భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం విపరీతమైన పెత్తనం సాగించింది. కేంద్ర ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు వెళ్లకుండా అడ్డుకట్ట వేసింది. దీంతో పంచాయతీలలో బకాయిలు పేరుకుపోయాయి.పంచాయతీల మీద ట్రాక్టర్లు.. ఇతర ఖర్చులను వేయడంతో.. బకాయిలు గుదిబండ లాగా మారిపోయాయి. దీంతో కనీసం పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. వచ్చే ఆదాయం మీద హక్కు లేకుండా పోయింది. ఫలితంగా ఎప్పుడో ఒకసారి కార్మికులకు వేతనాలు ఇస్తున్న దుస్థితి ఏర్పడింది. బకాయిలు పెరిగిపోవడం.. ఆర్థిక వృద్ధి లేకపోవడంతో పంచాయతీలు తీవ్రంగా ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి స్థితిలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. పంచాయతీరాజ్ చరిత్రలోనే సరికొత్త విధానాలకు శ్రీకారం చుట్టారు.ఇకపై వచ్చే ఆదాయాన్ని పంచాయతీ బ్యాంకు ఖాతాలలో వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఖజానా లో వేసి తీసుకునే పద్ధతి ఉండదు. ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తున్నారు. పంచాయతీలలో పనిచేసే సిబ్బందికి ఒకటవ తేదీన వేతనాలు వస్తాయి. రేవంత్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పంచాయతీలలో పనిచేస్తున్న యాభై వేల మందికి ఊరట లభిస్తుంది. ఇకపై ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతినెల 50 కోట్ల వరకు పంచాయతీలకు వెళ్తాయి.గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థలను మొత్తం నిర్వీర్యం చేసేందుకు ట్రెజరీ విధానాన్ని తీసుకొచ్చింది. దీనిని మార్చేందుకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 70 (3) ని పూర్తిగా సవరించారు. దీనివల్ల ట్రెజరీలో పంచాయతీ ఆదాయాన్ని వేయాల్సిన అవసరం లేదు. పంచాయతీల పేరు మీద ఉన్న బ్యాంకు ఖాతాలో వేసి తీసుకోవచ్చు. వేతనాలు.. ఇతర చెల్లింపులకు వాడుకోవచ్చు. అయితే ఇవన్నీ కూడా ఆడిట్ పరిధిలో ఉంటాయి. ప్రతి పైసా కూడా జాగ్రత్తగా ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.మరోవైపు కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదు. కేంద్రం ఇచ్చే నిధులు మొత్తం నేరుగా పంచాయతీలకే మంజూరు చేస్తుంది. ప్రభుత్వం కూడా తన వాటాగా డబ్బులు ఇస్తోంది. దీనివల్ల స్థానిక సంస్థలు బలోపేతమవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీలలో పనిచేసే కార్మికులకు అంతంత మాత్రం గానే వేతనాలు ఉంటాయి. ఆ వేతనాలు పకడ్బందీగా వస్తేనే వారి అవసరాలు తీరుతాయి. ఆ విషయాన్ని గుర్తించిన రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ చట్టంలో పూర్తిగా మార్పులు తీసుకొచ్చారు. దీనివల్ల ఉద్యోగులకు వేతనాలు మాత్రమే కాదు.. పంచాయతీ కూడా ఆర్థికంగా బలోపేతం అవుతాయి. అతి త్వరలోనే నూతన విధి విధానాలు అమలవుతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# ఏకగ్రీవాలను అడ్డుకోండి

## జగన్ క్లారిటీ



గుంటూరు, మే 28, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త పాచిక వేశారు. ఎక్కడ ఏకగ్రీవాలు అనే మాట లేకుండా చూడాలని చూస్తున్నారు. పొరపాటున ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలపై వేటు వేస్తానని హెచ్చరించారు. తద్వారా ఎక్కడ పార్టీ నేతలు తప్పించుకోకుండా ఉండేందుకు ముందుగానే వారిని కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ప్రజలు కూడా ఎక్కువగా ఏకగ్రీవాలకు మొగ్గు చూపుతారు. ఎందుకంటే స్థానికంగా రాజకీయ అంశాలు ఎక్కువగా ప్రభావం చూపుతాయి. గ్రామ పెద్దల ప్రమేయంతో చాలాచోట్ల ఏకగ్రీవాల వైపే చూస్తారు. ముఖ్యంగా పంచాయతీలకు ఏకగ్రీవాలు అనేవి సర్వసాధారణం. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏకగ్రీవం అన్న మాట వినిపించకూడదు అంటూ సొంత పార్టీ నేతలను హెచ్చరించడం బ్లాక్మెయిలింగ్ కిందకి వస్తుంది. 2021లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మండలం మొత్తానికి ఒకే పదవిగా ఉండే జడ్పిటిసిలను సైతం ఏకగ్రీవం చేసుకున్నారు. పంచాయితీల గురించి చెప్పనవసరం లేదు. ఇక ఎంపీటీసీల గురించి చెప్పనవసరం లేదు. అన్ని ఏకగ్రీవాలే. ఎందుకంటే అధికార పార్టీగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాలను నిరసిస్తూ ప్రాదేశిక ఎన్నికలను బహిష్కరించారు చంద్రబాబు. అప్పట్లో అంతలా ఉండేది ఏకగ్రీవాల పర్వం. ఒక అధికారాన్ని చేపట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వెళ్లాక ఏకగ్రీవాలు వద్దు అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ రీతిలో ఏకగ్రీవాలను చేసుకుందో జగన్మోహన్ రెడ్డికి తెలియంది కాదు. అయితే ఆయన తెలివిగా ఇప్పుడు ఆ బాధ్యతను నియోజకవర్గం అప్పగించారు. అంటే తప్పకుండా పోటీ ఉంటే పార్టీ ఓటు బ్యాంకు ఎటు వెళ్లదన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. అయితే దీనిని ఎక్కువ మంది వైసీపీ నేతలు తప్పుపడుతున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇదే మనిషి ఏకగ్రీవాలు చేయమన్నారు. ఇప్పుడు ఏకగ్రీవాలు అంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇది ఎక్కడి చోద్యం అని ఆవేదన వ్యక్తం చేస్తున్న వారు ఉన్నారు పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతోపాటు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలతో సమావేశం అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అధికార పార్టీ మహానాడు నిర్వహిస్తున్న దృష్ట్యా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడిపోతుందన్న వార్త ఉంది. అదే అజెండాతో ఈరోజు సమావేశం నిర్వహించారు జగన్మోహన్ రెడ్డి.. స్థానిక సంస్థల నిర్వహణ బాధ్యతను నియోజకవర్గ ఇన్చార్జిలే తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో టికెట్ వస్తుందో లేదో? తమకే వస్తుందో లేదో? అనే ఆలోచనలో ఉన్నారు కొందరు ఇన్చార్జిలు. కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్లాంటివారు అయితే అసలు యాక్టివ్ కాలేదు. అటువంటి వారికి ఎటువంటి ఆదేశాలు ఇవ్వకుండా.. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలకు తమను కమిట్మెంట్ చేయడం పై ఆగ్రహంగా ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు

# ఈటెల, డీకేలలో ఎవరికి పదవి



హైదరాబాద్, మే 28 కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం త్వరలోనే భారీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, తెలంగాణ బీజేపీ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. రాష్ట్రం నుంచి ఎవరికి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కబోతోంది? ఎవరి పదవి ఊడనుంది? ఎవరికి కొత్త బాధ్యతలు రానున్నాయి? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తికర చర్చ సాగుతోంది.ప్రస్తుత సమీకరణాల ప్రకారం.. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రివర్గంలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ల పదవులకు ప్రస్తుతానికైతే ఎలాంటి ఢోకా లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. అయితే, వారి శాఖల్లో మార్పులు చేర్పులు ఉండే అవకాశం ఉంది. కేంద్రంలో కిషన్ రెడ్డి పరపతి రోజురోజుకూ పెరుగుతోంది. అధిష్టానం వద్ద ఆయన మాటకే కీలక ప్రాధాన్యత లభిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక నుంచి మంత్రుల కోటా వరకు ఆయన అభిప్రాయం కీలకంగా మారింది. అయితే, మరోవైపు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పదవిపై వస్తున్న ఊహాగానాలకు అధిష్టానం చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. కొడుకు వివాదం నేపథ్యంలో మంత్రి పదవి నుంచి తొలగిస్తారనే ప్రచారం సాగినప్పటికీ, అధిష్టానం బండి జోలికి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.గతంలో ఆయనను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించడం వల్ల పార్టీ నష్టపోయిందని భావిస్తున్న హైకమాండ్, ఇప్పుడు మంత్రి పదవి నుంచి తప్పిస్తే మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని అంచనా వేస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సైతం బండి సంజయ్ కుటుంబ వ్యవహారంపై డిఫెన్స్ చేస్తూ, అది చట్టపరిధిలోని అంశమని క్లీన్ చీట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కిషన్ రెడ్డి కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా మిన్నకుండిపోయారు. మంత్రివర్గంలో కొత్తగా స్థానం సంపాదించుకునేందుకు రాష్ట్రం నుంచి గట్టి పోటీ నెలకొంది. కేంద్ర మంత్రి పదవి ఆశించిన వారిలో ధర్మపురి అర్వింద్‌తో పాటు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, డీకే అరుణ ప్రధానంగా ఉన్నారు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేస్తే ఆ పదవి తనకే దక్కుతుందని అర్వింద్ ఆశలు పెట్టుకున్నప్పటికీ, బండి కంటిన్యూ అవుతుండటంతో ఆయన ఆశలు అడియాశలయ్యేలా కనిపిస్తున్నాయి. మరోవైపు రఘునందన్ రావు పేరును అధిష్టానం సీరియస్‌గా పరిగణించడం లేదని తెలుస్తోంది.ప్రస్తుతం రేసులో అందరికంటే ముందు వరుసలో నిలిచింది ఇద్దరే.

ఒకరు ఈటల రాజేందర్ కాగా, మరొకరు డీకే అరుణ. రాష్ట్రం నుంచి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నందున, వీరిద్దరికీ కలిపి పదవులు ఇవ్వడం కష్టమే. దీంతో ఈ ఇద్దరిలో ఆ ఛాన్స్ ఎవరికి దక్కుతుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఈటల రాజేందర్ మంత్రి పదవి కోసం గట్టిగానే ప్రయత్నాలు సాగిస్తున్నారు. గతంలో పార్టీలో చేరిన సమయంలో ఆయనకు అధిష్టానం ఇచ్చిన హామీలు కూడా ఉన్నాయి. పైగా ఈటల బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడం, ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో, ఆయనకు పదవి ఇస్తే రెండు వర్గాల నుంచి పార్టీకి మైలేజ్ వస్తుందని బీజేపీ భావించింది. ఇందులో కిషన్ రెడ్డి అభిప్రాయం అత్యంత కీలకంగా మారనుంది. కిషన్ రెడ్డి గనుక తన వీటో పవర్ ఉపయోగిస్తే, ఈటల కంటే డీకే అరుణ వైపే ఆయన మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మరి కిషన్ రెడ్డి మాటను పరిగణనలోకి తీసుకుని డీకే అరుణకు ఛాన్స్ ఇస్తారా? లేక ముందే ఇచ్చిన మాట ప్రకారం బీసీ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని ఈటల రాజేందర్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటారా? అనేది మోదీ తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉంది.

# పొలాల్లో శాటిలైట్ నిఘా

నిజామాబాద్, మే 28 తెలంగాణలో పెరుగుతున్న పంట వ్యర్థాల దహనం ఘటనలు, ప్రాణ నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. కూలీల కొరత, పశువుల సంఖ్య తగ్గడం వల్ల రైతులు వ్యర్థాలను తగులబెడుతుండటంతో భూపాలపల్లి, నిర్మల్, హనుమకొండ జిల్లాల్లో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో శాటిలైట్ నిఘా ద్వారా పంట వ్యర్థాలు తగులబెట్టేవారిని గుర్తించి ఎన్జీటీ నిబంధనల ప్రకారం రూ.2500 నుంచి రూ.15 వేల వరకు జరిమానాలతో పాటు, ఎయిర్ యాక్ట్ కింద మూడేళ్ల జైలు శిక్ష విధించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇంతకాలం ఉత్తర భారతదేశానిని, ముఖ్యంగా పంజాబ్ రాష్ట్రానికి పరిమితమనుకున్న పంట వ్యర్థాల దహనం ముప్పు ఇప్పుడు తెలంగాణను కూడా చుట్టుముడుతోంది. వరి, మక్కజొన్న సాగు తర్వాత మిగిలిపోయే వ్యర్థాలకు రైతులు నిప్పు పెడుతుండటం రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే కొత్త పర్యావరణ, ప్రాణ నష్టాల సవాలుగా మారుతోంది. ఇటీవలి కాలంలో పలు జిల్లాల్లో పంట వ్యర్థాలను తగులబెడుతూ పలువురు రైతులు ప్రాణాలు కోల్పోవడం, వందల క్వింటాళ్ల పంట నష్టం వాటిల్లడం పట్ల తెలంగాణ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్య తీవ్రరూపం దాల్చకముందే అడ్డుకట్ట వేసేందుకు సర్కార్ నడుం బిగించింది.గత కొద్ది నెలలుగా రాష్ట్రంలో ఈ తరహా ఘటనలు గణనీయంగా పెరిగాయి. సాధారణంగా పంజాబ్ వంటి రాష్ట్రాల్లో తదుపరి పంటకు సమయం తక్కువగా ఉండటం వల్ల రైతులు వ్యర్థాలను తగులబెడతారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల కొరత తీవ్రం కావడం, పశువుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలని అధికారులు విశ్లేషిస్తున్నారు. గతంలో ఎండు గడ్డిని పశువుల మేతగా ఉపయోగించేవారు, కానీ ఇప్పుడు పశువులు లేకపోవడంతో పొలాలను త్వరగా శుభ్రం చేసుకునేందుకు రైతులు సులభమైన మార్గంగా భావించి నిప్పు పెడుతున్నారు. ఇప్పటికే ఖమ్మం, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల్లో ఈ సమస్య తీవ్రమైంది. ఖమ్మం జిల్లా పాథర్లపాడులో ఇలా పెట్టిన మంటలు పక్క పొలాలకు వ్యాపించి వందల క్వింటాళ్ల దిగుబడి బూడిదైంది.పంట వ్యర్థాల దహనం కేవలం పర్యావరణానికే కాదు, రైతుల ప్రాణాలకూ ముప్పుగా మారింది. మే 24న భూపాలపల్లి జిల్లాలో చంద్రమౌళి అనే రైతు వ్యర్థాలను తగులబెడుతూ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఆ ఘోరాన్ని కళ్లారా చూసిన ఆయన భార్య భాగ్యమ్మ గుండె ఆగి అక్కడికక్కడే మృతి చెందింది. మే 13న నిర్మల్ జిల్లాలో మంద గంగన్న అనే రైతు మక్కజొన్న వ్యర్థాలకు నిప్పు పెట్టగా.. ఆ మంటలు పక్కనే ఉన్న వరి పొలానికి వ్యాపించాయి. వాటిని ఆర్పే క్రమంలో ఆయన కాలిబూడిదయ్యాడు. మే 10న హనుమకొండ జిల్లాలో జి. జయపాల్ రెడ్డి అనే వృద్ధ రైతు వ్యర్థాలకు నిప్పు పెడుతూ ప్రమాదవశాత్తు జారిపడి మంటల్లో కాలి ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఉదంతాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రైతులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంట వ్యర్థాల దహనాన్ని కేంద్ర ప్రభుత్వం, పర్యావరణ సంస్థలు అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాయని ఇది గాలి నాణ్యతతో పాటు భూసారాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఇకపై పొలాల్లో మంటలు పెట్టే రైతులను గుర్తించేందుకు శాటిలైట్ ఇమేజరీ ఉపయోగించబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.నిబంధనలు ఉల్లంఘిస్తే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలు, ఎయిర్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి మూడేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. అలాగే ఎన్జీటీ నిబంధనల ప్రకారం పర్యావరణ పరిహారం కింద జరిమానాలు విధిస్తారు. 2 ఎకరాల లోపు ఉన్న రైతులకు రూ2500, 2 నుంచి 5 ఎకరాల లోపు ఉన్నవారికి రూ5 వేలు, 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు ప్రతి ఘటనకు రూ15 వేల వరకు జరిమానా విధించనున్నారు. గ్రామాల్లో తక్షణమే అవగాహన సదస్సులు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

# తెలంగాణలో

## భారీగా తగ్గనున్న టెక్స్ట్ బుక్స్

హైదరాబాద్, మే 28 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులకు భారీ ఊరటను ఇచ్చే వార్త వచ్చింది. విద్యార్థుల పుస్తకాల ధరలు భారీగా తగ్గడం విశేషం. ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల ధరలు తగ్గడంతో.. ఆర్థికంగా కాస్త రిలీఫ్ లభించింది. గరిష్ఠంగా 20 శాతం వరకు ధరలు తగ్గడంతో విద్యార్థులు ఆనందంగా ఫీల్ అవుతున్నారు. ఒకవైపు యుద్ధం కారణంగా అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ.. పుస్తకాల ధరలు తగ్గడం గమనార్హం. అయితే ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం కొన్ని రోజుల క్రితం పుస్తకాల ప్రింటింగ్ కోసం.. టెండర్లను పిలిచింది. ఈ టెండర్లలో 3 ప్రింటింగ్ సంస్థలు గతం కంటే 20 శాతం తక్కువగా కోట్ చేయడంతో పుస్తకాల ధరలు దిగి వచ్చాయి.గతంలో ఒక్కో పేజీ ప్రింటింగ్ ధర 54 పైసలు ఉండగా.. అది ప్రస్తుతం 44.50 పైసలకు దిగి వచ్చింది. ఉదాహరణకు 1వ తరగతిలోని 3 పుస్తకాలు కలిపి గతేడాది రూ.247లు కాగా.. ఈసారి రూ.209కి తగ్గాయి. ఇఖ 10వ తరగతిలోని మొత్తం 8 పుస్తకాల ధర గత విద్యా సంవత్సరంలో రూ.1,078 ఉండగా ఈసారి రూ.900కి తగ్గింది. అంటే.. ఒక్క టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఈ ఏడాది రూ.178 ఆదా అయ్యాయి. జూన్ 5వ తేదీ నుంచి కొత్త పుస్తకాలు మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి.మరోవైపు.. పుస్తకాల ధరలు తగ్గినంత మాత్రాన.. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రింటింగ్‌లో, బైండింగ్‌లో ఎలాంటి రాజీ లేకుండా.. మెరుగైన క్వాలిటీతో లామినేటెడ్ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. ఇక.. వరుసగా 4వ ఏడాది కూడా పాఠ్యపుస్తకాల ధరలు తగ్గడంతో.. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పింది. 2023-24 అకడమిక్ ఇయర్‌లో 10వ తరగతి విద్యార్థుల పుస్తకాల కోసం రూ.1,482 ఖర్చు కాగా.. 2025-26లో అది రూ.1,078కు దిగి వచ్చింది. తాజా తగ్గింపుతో ఈ ఏడాది టెన్త్ టెక్స్ట్ బుక్స్ సెట్ ధర రూ.900కు తగ్గింది.అదే విధంగా 9వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.927 నుంచి రూ.776కు (రూ.151) తగ్గింది. 8వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.825 నుంచి రూ.690కి (రూ.135) తగ్గాయి. ప్రైమరీ క్లాసులకు కూడా ఒక్కో సెట్‌పై రూ.35 నుంచి రూ.60 వరకు ధరలు తగ్గాయి.

ఇక సబ్జెక్టుల వారీగా పుస్తకాల ధర తగ్గింపు చూస్తే.. టెన్త్ మ్యాథ్స్ టెక్స్ట్ బుక్ ధర గతంలో రూ.225 ఉండగా.. ఇప్పుడు రూ.187కు తగ్గింది. సోషల్ పుస్తకం రూ.192 నుంచి రూ.160కి తగ్గింది. 9వ తరగతి మ్యాథ్స్ బుక్ రూ.201 నుంచి రూ.167కు.. 8వ తరగతి మ్యాథ్స్ రూ.205 నుంచి రూ.171కి తగ్గిందిఅయితే గతం కంటే ఇప్పుడు.. ముడి సరుకుల ధరలు 20 శాతం పెరిగినప్పటికీ.. పబ్లిషర్లు మాత్రం గతేడాది కంటే తక్కువ ధరకే పుస్తకాలను ముద్రించేందుకు ముందుకు రావడం గమనార్హం. గతేడాది ఎల్1 గా నిలిచిన ఆర్క్‌బర్డ్ సంస్థ పేజీకి 54 పైసలు కోట్ చేయగా.. ఈ ఏడాది నవతెలంగాణ ప్రింటర్స్, డీకే పబ్లికేషన్స్, సూపర్ ప్రింటర్స్ సంస్థలు కేవలం 44.50 పైసలకే పుస్తకాలను ప్రింట్ చేస్తామని ప్రకటించి.. ఎల్-1గా నిలిచాయి.

# తెలంగాణలో ఆంధ్రా ఆటలు సాగావు

హైదరాబాద్ పవన్ కళ్యాణ్, చంద్రబాబులకు సిగ్గు శరం ఉంటే హైదరాబాద్ వదిలి అమరావతికి వెళ్లిపోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామ్యేల్ అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్ట్ చేసేందుకు ఆంధ్రా పోలీసులు వస్తారా? ఇంకెక్కడి ఆంధ్రా.. గల్లా పట్టి నూకితే ఎప్పుడో పారిపోయారనిఅ న్నారు. మీ అయ్య జాగీరు ఉందా హైదరాబాద్లో? ఇక్కడ ఎందుకు ఉంటున్నారు? బతకమని వదిలేస్తే తెలంగాణను ఆగం చేద్దాం అని చూస్తావా చంద్రబాబు? నీ ఏడుపు ఏదో అమరావతిలో ఏడువు, లేకపోతే కుప్పంలో ఏడువు..అంతేకాని మా దగ్గర నీ ఆటలు సాగవని అన్నారు.

# రెండు బస్సులు ఢీ..ఒకరు మృతి

మహబూబ్నగర్ జడ్చర్ల వద్ద 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాదు నుండి తిరుపతి వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఒక డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతదేహం మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడు తిరుపతికి చెందిన అశోక్ రెడ్డి గా గుర్తించారు.

# ఈద్గాలను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్




వరంగల్ బక్రీద్ పండుగను పురస్కరించుకొని హన్మకొండలోని బొక్కలగడ్డ ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ గురువారం సందర్శించి పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రార్ధనలు సజావుగా జరిగేందుకు అధికారులు చేపట్టినచర్యలపై సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, హన్మకొండ నర్సింహారావు అడిగి తెలుసుకున్నారు.

# ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో కారిడార్..

# 391 కిలోమీటర్ల నెట్‌వర్క్

హైదరాబాద్, మే 28 హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ప్రజా రవాణాను మెరుగుపరచడానికి, కాలుష్యాన్ని నివారించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మెట్రో రైలు వ్యవస్థను రికార్డు స్థాయిలో విస్తరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 122.6 కిలోమీటర్ల మేర రెండో దశ మెట్రో విస్తరణకు రూ.38,595 కోట్ల అంచనాలతో కేంద్రానికి డీపీఆర్ సమర్పించింది. మూడో దశలో 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో కారిడార్‌తో పాటు, శంషాబాద్ నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను నిర్మించనున్నారు. దీనివల్ల హైదరాబాద్‌లో మొత్తం మెట్రో నెట్‌వర్క్ 391 కిలోమీటర్లకు చేరనుంది. హైదరాబాద్ మహానగర కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రజా రవాణా వ్యవస్థను సమూలంగా మార్చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త మెగా మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. నగరంలో నానాటికీ పెరిగిపోతున్న కాలుష్య నివారణే ధ్యేయంగా పర్యావరణహిత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, మెట్రో నెట్‌వర్క్‌ను ఊహించని రీతిలో విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిరోజూ దాదాపు 40 లక్షల మంది ప్రయాణికులు మెట్రో ద్వారా ప్రయాణిస్తున్న తరహాలోనే.. హైదరాబాద్ క్యూర్ పరిధిలోని అన్ని వైపులా అద్భుతమైన మెట్రో కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఉన్నతాధికారులు ఉమ్మడిగా కసరత్తు చేస్తూ చారిత్రాత్మక ప్రతిపాదనలను రూపొందించారు.ఇందులో భాగంగా.. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించింది. మొత్తం 122.6 కిలోమీటర్ల మేర సాగే ఈ రెండో దశ విస్తరణను రూ.38,595 కోట్ల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిధుల భాగస్వామ్యంతో జాయింట్ వెంచర్ పద్ధతిలో ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించనున్నారు. రెండో దశలో ప్రధానంగా నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు, రాయదుర్గం నుంచి కోకాపేట నియోపొలిస్ వరకు 11.6 కి.మీ., ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ., మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 13.4 కి.మీ., ఎల్‌బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కి.మీ., జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కి.మీ., జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీ. మెట్రో లైన్లను విస్తరించనున్నారు.మరోవైపు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిష్టాత్మక 'భారత్ ఫ్యూచర్ సిటీ' వరకు 39.6 కిలోమీటర్ల మేర సాగే సరికొత్త మార్గాన్ని రూ.7,168 కోట్ల అంచనా వ్యయంతో రెండో దశ కింద ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే.. ఈ మార్గాన్ని మూడో ప్రాజెక్టుగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేంద్రం నుంచి రెండో దశకు ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభించడంతో పాటు, మూడో దశ ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి స్థాయి డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులు నిశ్చయించారు. ఈ మూడో దశలోనే అత్యంత కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టును కూడా చేర్చారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు మొత్తం 158 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రెండో దశలో ప్రతిపాదించిన మెట్రో లైన్లు అన్నీ కూడా దాదాపుగా ఓఆర్ఆర్ సరిహద్దులకు సమీపంలోనే ముగుస్తాయి. ఢిల్లీ మెట్రో లూప్ తరహాలో ఈ ప్రాంతాలన్నింటినీ అనుసంధానిస్తూ ఓఆర్ఆర్ చుట్టూ 160 కిలోమీటర్ల మేర ప్రత్యేక మెట్రో కారిడార్‌ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, చౌటుప్పల్, మేడ్చల్, శామీర్‌పేట్, శంషాబాద్, తుక్కుగూడ, ఘట్‌కేసర్ వంటి శివారు ప్రాంతాల నుండి ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం ప్రతిరోజూ లక్షలాది మంది నగరంలోకి వస్తున్నారు. దీనివల్ల పగటిపూట విపరీతంగా వాహనాల రద్దీ పెరిగి తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రయాణ సమయం వృథా అవ్వడంతో పాటు ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారంగా మెట్రో కనెక్టివిటీ ఒక్కటే మార్గమని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని కారిడార్లు కలిపి హైదరాబాద్ మహానగరంలో మొత్తం 391 కిలోమీటర్ల మేర మెట్రో నెట్‌వర్క్ విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# కాంగ్రెస్ లో ఇంటిదొంగలు...

హైదరాబాద్, మే 28 ఇది కొత్తేమీ కాదు. కాంగ్రెస్ పార్టీలో అనాదిగా వస్తున్న సంప్రదాయమే. అందరికీ తెలిసినట్టుగానే ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది. ఒకరి పొడ ఒకరికి గిట్టదు. ఒకరు ఎదిగితే ఇంకొకరు తట్టుకోలేరు. స్థూలంగా చెప్పాలంటే పరమపద సోపానం అనేది కాంగ్రెస్ పార్టీలో అణువణువు కనిపిస్తూనే ఉంటుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో కొత్తగా మారింది లేదు. కొత్తగా ఆ పార్టీలో అలవడిన క్రమశిక్షణ కూడా లేదు.ఇటీవల పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మీద బిగ్ టివి ఛానల్ లో వ్యతిరేక కథనాలు ప్రసారమయ్యాయి. ఈ ఛానల్ ముఖ్యమంత్రి కి అత్యంత దగ్గరగా ఉన్న వ్యక్తులదని తేలింది. కాంగ్రెస్ పార్టీకి బిగ్ టివి మొదటినుంచి కూడా సపోర్ట్ చేసుకుంటూ వస్తోంది. ఒక్క నెగిటివ్ స్టోరీ కూడా అందులో పబ్లిష్ కాలేదు. పబ్లిష్ అయ్యే అవకాశం కూడా లేదు. అయితే ఉన్నట్టుండి ఆ ఛానల్ లో మహేష్ కుమార్ గౌడ్ మీద నెగిటివ్ స్టోరీలు టెలికాస్ట్ కావడం నిజంగానే సంచలనం కలిగించింది.మహేష్ కుమార్ గౌడ్ వ్యవహార శైలి మీద బిగ్ టీవీ అలాంటి స్టోరీలు టెలికాస్ట్ చేయడం నిజంగానే ఒక రకమైనగ్భ్రాంతిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో కలిగించింది. అసలు మహేష్ కుమార్ గౌడ్ కు.. బిగ్ టి వి యాజమాన్యానికి ఎక్కడ తేడా వచ్చిందో అర్థం కావడం లేదు.. తెర వెనుక ఎలాంటి వివాదాలున్నా సరే.. తెర ముందు ఇలా బిగ్ టీవీ చేస్తుందని ఎవరూ అంచనా వేయలేదు. ఇప్పుడు మహేష్ కుమార్ గౌడ్ వర్సెస్ బిగ్ టివి యాజమాన్యానికి పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇది ఎక్కడ దాకా వెళు_ంది.. ఎంత దాకా దారి తీస్తుందనేది చూడాల్సి ఉంది.ఆమధ్య భట్టి విక్రమార్క మీద ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ తన కొత్త పలుకులో బొగ్గు గనుల కేటాయింపు గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై విక్రమార్క తెర ముందుకు వచ్చారు. ఆయన కూడా తనదైన స్టైల్ లో రాధాకృష్ణ మీద విమర్శలు చేశారు.ా

దీనికంటే ముందు ఎన్టీవీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఒక కలెక్టర్ మధ్య సంబంధం ఉన్నట్టు న్యూస్ టెలికాస్ట్ అయింది. దాని మీద ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రస్థాయిలో మండిపడింది..కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ఆ ఛానల్ ఆ స్థాయిలో నెగిటివ్ స్టోరీ పబ్లిష్ చేయడానికి బొగ్గు గనుల కేటాయింపు ప్రధాన కారణమని ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ సరికొత్త బాంబు పేల్చారు.. ఎన్ టీవీ చైర్మన్ నరేంద్ర చౌదరి అల్లుడు.. భట్టి విక్రమార్క కలిసి మైనింగ్ వ్యవహారం చేస్తున్నారని.. దానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డుపడుతున్నారని.. అందువల్లే ఆయన మీద ఎన్టీవీలో స్టోరీ పబ్లిష్ చేసినట్టు రాధాకృష్ణ చెప్పుకొచ్చారు.వాస్తవానికి మీడియా వాస్తవాలను మాత్రమే ప్రసారం చేస్తే ఇంత చర్చ ఉండేది కాదు. మీడియా అనేది రాజకీయ పార్టీకి తొత్తుగా మారిపోయిన తర్వాత.. కేవలం రివేంజ్ తీర్చుకునే వ్యవస్థ గానే అది రూపాంతరం చెందింది. గతంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మీడియా కాస్త హద్దుల్లో ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియా వ్యక్తిగత దాడులకు మాత్రమే ఉపకరించే వ్యవస్థగా దిగజారిపోయింది.కాంగ్రెస్ పార్టీలో ఉన్న పెద్ద వ్యక్తుల చేతుల్లో పరోక్షంగా కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయి. అవి ఇష్టానుసారంగా కథనాలను ప్రసారం చేస్తున్నాయి. దీనివల్ల కాంగ్రెస్ పార్టీ మరింత దారుణంగా అభాస పాలవుతోంది. ఫలితంగా పదేళ్లపాటు అధికారం కోసం ఎదురుచూసిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉన్న అధికారాన్ని నిలబెట్టుకునే పరిస్థితి కూడా కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఒకరికి తెలియకుండా మరొకరు మీడియాకు లీకులు ఇచ్చుకోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ పరువు బజారున పడుతోందని.. అపార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంతటి దుస్థితిలో కూడా కాంగ్రెస్ పార్టీకి ఒక లాభదాయకమైన అంశం చోటు చేసుకుంటున్నది. అదేంటంటే క్షేత్రస్థాయిలో భారత రాష్ట్ర సమితి బలంగా లేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి కాస్తలో కాస్త బెటర్ పొజిషన్ కనిపిస్తోంది.

ఒకవేళ భారత రాష్ట్ర సమితి గనుక బలంగా ఉండి ఉంటే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి వేరే విధంగా ఉండేది.

ఇప్పటికైనా ఆ నాయకులు మారాలని.. సమిష్టిగా పార్టీ విజయం కోసం కృషి చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# కేటీఆర్ వ్యూహాత్మక మౌనమా



హైదరాబాద్, మే 28,ఎమ్మెల్యేగా.. ఎంపీగా.. కేంద్ర మంత్రిగా.. ఉద్యమ నాయకుడిగా.. ముఖ్యమంత్రిగా.. ప్రతిపక్ష నాయకుడిగా.. ఇలా అనేక పాత్రలను పోషించారు కేసీఆర్. సుదీర్ఘ రాజకీయ అనుభవంలో కేసీఆర్ ఎన్నో ఆటుపోట్లను చవిచూశారు. ఉద్యమ సమయంలో అనేక రకాల విమర్శలు ఎదుర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించారు.. 2023 ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగుతున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఆశించిన స్థాయిలో స్థానాలు లభించకపోయినప్పటికీ.. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల్లో నమ్మకం కోల్పోకుండా ఉండేందుకు కేసీఆర్ అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు.. పార్టీ 25 సంవత్సరాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఇటీవల జగిత్యాల సభలో సూపర్ స్పీచ్ తో ఆకట్టుకున్నారు. పార్టీకి మళ్ళీ జవసత్వాలు అందించేందుకు కెసిఆర్ కృషి చేస్తున్నారు. అంతేకాదు ఇప్పుడు పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదును కూడా ప్రారంభించారు. ఇప్పటికే అన్ని జిల్లాల బాధ్యులతో కేసీఆర్ మాట్లాడారు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎక్కువ శాతం ఆయన వ్యవసాయ క్షేత్రానికి పరిమితం అవుతారు. ఆయనకు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. పైగా గజ్వేల్ ప్రాంతంలో ఆయనకు విస్తారమైన వ్యవసాయ క్షేత్రం ఉంది. అందులో ధాన్యం పంటలు.. వాణిజ్యం పంటలు అన్ని పండుతాయి. క్యాప్సికం.. ముల్లంగి.. స్ట్రాబెరీ.. ఇంకా రకరకాల పంటలు అందులో సాగు చేస్తూ ఉంటారు. ప్రస్తుతం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో వరి కోతలు సాగుతున్నాయి. దీనికి సంబంధించి వరి కోతకు వచ్చిన హార్వెస్టర్ డ్రైవర్ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. కెసిఆర్ ఫామ్ హౌస్ లో వరికోస్తున్నామంటూ అతడు ఒక వీడియో తీసి పోస్ట్ చేశాడు. అది కాస్త సోషల్ మీడియాలో విపరీతంగా సర్క్యులేట్ అవుతోంది. చివరికి కేసీఆర్ ఫామ్ హౌస్ లో వరి కోస్తున్న వీడియో కూడా ఈ తీరుగా సంచలనం సృష్టిస్తోందంటే మాటలు కాదని నెటిజన్లు అంటున్నారు.

లైన్ దాటేస్తున్న కేటీఆర్

కేటీఆర్ మాట్లాడుతున్నప్పుడు చాలా జాగ్రత్తగా ఉంటారు. కానీ ఇటీవల ఆయన లైన్ తప్పినట్టు కనిపిస్తోంది. ఆ మధ్య వరంగల్ లో ఒక సభ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ.. కొద్దిరోజుల్లో ఆయన కూర్చున్న కూర్చుని లాగి పడ దెం××× తే అని అన్నారు. ఇది ఎంత సంచలనం కావాలో అంత సంచలనమైంది. దీంతో కేటీఆర్ మీద ఉన్న అభిప్రాయం కాస్త చాలామందిలో తగ్గిపోయింది. ఇప్పుడిక కేటీఆర్ హైదరాబాదులో జరిగిన ఓ మీటింగ్లో తన తండ్రి పార్టీని నిలబెట్టడానికి పడిన కష్టాన్ని వివరించే క్రమంలో.. ఒకప్పుడు కెసిఆర్ పరిస్థితి పార్టీని పెట్టినప్పుడు "గాలి వానలో.. వాన నీటిలో" అన్నట్టుగా ఉండేదని వ్యాఖ్యానించారు. దీని ముందు ఏం జరిగింది.. దీని తర్వాత ఏం జరిగింది అనే విషయాన్ని ఎవరూ పట్టించుకోరు. ఎందుకంటే కెసిఆర్ మీద కేటీఆర్ ఒక్క నెగిటివ్ వర్క్ మాట్లాడినా సరే అది వేరే విధంగా వెళుతూ ఉంటుంది. వాడుకునే వాళు ృ దానిని 100 విధాలుగా ఉపయోగించుకుంటారు. అందువల్ల కేటీఆర్ లాంటి నాయకులు మాట్లాడుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలి.నేటి సోషల్ మీడియా కాలంలో బురద చల్లడమే అసలు సిసలైన రాజకీయం లాగా నడుస్తోంది. అలాంటప్పుడు సమాధానం చెప్పుకోవలసిన పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే ఏదైనా విషయాలు చెబుతున్నప్పుడు కాస్త జాగ్రత్తగా ఉండాలి. షుగర్ కొటెడ్ మందులాగా జనాల్లోకి ఎక్కించాలి. లేకపోతే ఇదిగో ఇలా అభాసుపాలు కావాల్సి వస్తుంది. కేటీఆర్ కావాలని అలా అన్నప్పుడు.. కాంగ్రెస్ నాయకులు లేదా బీజేపీ నాయకులు తమకు అనుకూలంగా ఆయన మాట్లాడినా మాటలను మార్చుకుంటారు. అంతేకాదు తమకు నచ్చినట్టుగా వాడుకుంటారు.

# వృద్ధురాలి అనుమానాస్పద మృతి మిస్టరీని 24 గంటల్లో ఛేదించిన కశింకోట పోలీసులు

## బంధువురాలే హంతకురాలు



కశింకోట గ్రామంలో సంచలనం సృష్టించిన వృద్ధురాలు దమ్ము నాగమ్మ (85) హత్య కేసు మిస్టరీని కశింకోట పోలీసులు అత్యంత సమర్థవంతంగా, కేవలం 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. అప్పుల బాధతో బంగారు నగ ల కోసం సొంత బంధువురాలే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసు విచారణలో తేలింది. నిందితురాలిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలు సిమ్మ సత్య మృతురాలికి బంధువే. సిమ్మ సత్య అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. మృతురాలి వద్ద ఉన్న బంగారు చెవిదిద్దులను ఎలాగైనా దక్కించుకోవాలని పథకం వేసింది. ఈ నెల 16-05-2026 రాత్రి మృతురాలి ఇంటికి వెళ్లి, మొదట ఆ నగలను తాకట్టు పెట్టుకోవడానికి ఇవ్వమని అడిగింది. నాగమ్మ నిరాకరించడంతో, ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకుని, మంచంపై టీవీ చూస్తున్న నాగమ్మ మెడకు తను ధరించిన చున్నీతో గట్టిగా బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసింది. హత్య అనంతరం ఉదయం నాగమ్మ చెవులకున్న బంగారు దిద్దులను దొంగిలించి, కొప్పాక గ్రామానికి చెందిన ఒక మహిళ వద్ద రూ.50,000/-లకు తాకట్టు పెట్టింది. హత్యకు ఉపయోగించిన చున్నీని కశింకోట కాలువలో పారేసింది. సాంకేతిక ఆధారాలు, నమ్మకమైన సమాచారంతో అనుమానితురాలైన సిమ్మ సత్యను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించింది.

# వ్యక్తిపై దుండగుల దాడి

జనగామ పాలకుర్తి మండలం కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో, శాతాపురం గ్రామనికి చెందిన తీగల ధర్మారావు పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర రక్తస్రావానికి గురైన ధర్మారావును స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కడుపులో, వీపులో, చేయి పై కత్తిపోట్లు పొడిచిన గుర్తు తెలియని వ్యక్తులు. ధర్మారావు పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పోలీసులు దుండగుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

# నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

విజయవాడ గురువారం నాడు కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుందని రాష్ట్ర విపత్తుల నిర్వహాణ సంస్థ వెల్లడించింది. గంటకు 40 నుండి 50 కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం వుంది.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాల వద్ద నిలబడకూడదని హెచ్చరించింది.

# వానలు రాకముందే పూడికలు తీయండి

మేడ్చల్ సరూర్నగర్ చెరువు పూడికలు తీస్తామన్నారు. చెరువును సగం ఎండబెట్టారు. చెరువు ప్రక్షాళన చేస్తాము అని అన్నారు అధికారులు, ఎల్బీ కాంగ్రెస్ గొప్పలు చెప్పారు. కానీ ఏమీ చేయలేదని బీజేపీ నేతలు ఆరోపించారు, ఎండాకాలం ముగిసిపోయింది. వర్షాకాలం వచ్చేస్తోంది. ఇప్పటికీ డ్రైనేజీ నీళ్లు అలాగే ఉన్నాయి. పూడికలు కూడా పూర్తిగా తీయలేదు. రేపు భారీ వర్షాలు పడితే ఆ నీళ్లు ఎక్కడికి వెళ్తాయి..? మళ్లీ చెరువులోకే పంపిస్తారా అని ప్రశ్నించారు.

పూడికలు తీశాం" అని కాగితాల మీద పనులు చూపించి బిల్లులు డ్రా చేసుకోవడానికే ఈ డ్రామాలు చేస్తున్నారు. ప్రజల డబ్బుతో చేసే పనులు. ప్రజల ప్రాణాలను కాపాడాలి గానీ, ఫైళ్లలో ఫోటోలు పెట్టి కమీషన్లు కొట్టడానికి కాదు. ఇప్పటికైనా అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొనాలి.ప్రజాధనాన్ని వృథా చేస్తూ, ప్రజల భద్రతను గాలికొదిలేస్తే ఒక రోజు ప్రజలే నిలదీస్తారు. జీతాలు తీసుకుంటే బాధ్యత కూడా తీసుకోండి. తక్షణమే నాళాలు, కుంటలు, చెరువులలో ఉన్న పూడికలను పూర్తిగా తొలగించండి. లేకపోతే నిర్లక్ష్యంతో జరిగే ప్రతి నష్టం? ప్రతి ప్రాణ హానికి బాధ్యత మీదేనని అన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద బందోబస్తు

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ బక్రీద్ పండుగ సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి. జానకి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అలాగే జిల్లాలోని అన్ని ఈద్గా ప్రాంగణాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదరులు, సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగను సోదరభావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

బందోబస్త్ లో అదనపు ఎస్పి ఔః రత్నం, ఒఖీ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆూఖ వెంకటేశ్వర్లు, ఆఅఖీః ఆూఖ రమణా రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ౹ాః ఇన్స్పెక్టర్ మోతిరాం, అఊా తినిబజూవఃబినీతీ కృష్ణా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈద్గాల దగ్గర పోలీసు బందోబస్తు



మెదక్ బక్రీద్ సందర్భంగా మెదక్ పట్టణంలోని నవాబ్పేట్, గాంధీనగర్ ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పరిశీలించారు. పండుగ ప్రశాంత వాతావరణంలో జరగాలని పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈద్గాల పరిసర ప్రాంతాల్లో పోలీసు పికెటింగ్, మొబైల్ పెట్రోలింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. ప్రజలు పరస్పర సహకారంతో శాంతియుతంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు నిర్భయంగా పండుగ జరుపుకునేలా మెదక్ జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోందని ఎస్పీ పేర్కొన్నారు.

# కరీంనగర్ నగరంలో బాల్య వివాహాల చట్టాలపై అవగాహన



కరీంనగర్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ శివాజినగర్ అంగన్వాడీ కేంద్రం, అంబేద్కర్ భవన్ హాల్ లో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో -బాల్య వివాహ రహిత తెలంగాణ మహిళా థీమ్ తో కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల కలిగే ఆడపిల్లలకు కలిగే నష్టల గురుంచి తెలియజేసారు. ఇప్పుడు ఉన్న యువత సినిమాలు లో చూపించినదే ప్రేమ అనుకుని తల్లిదండ్రులను ఎదురించడం. ప్రేమ వివాహానికి ఒప్పుకోక పోతే లేచి పోయి పెళ్లి చేసుకొని ఎందరో అమ్మాయిలు వాళ్ళ జీవితాలను నాశనం చేసుకున్నారాని అన్నారు. యువత ఒక మంచి లక్ష్యాన్ని ఏర్పాచుకొని వాటి సాధన కై కృషి చేయాలి అని అన్నారు. సీడీపీవో సవిత మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురుంచి చెప్పారు. బాల్య వివాహల కంప్లైంట్స్ 1098 కి కాల్ చేసి నేరుగా చెప్పా వచ్చు అన్నారు.మహిళలు తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ చూపాలి మహిళలు ఆరోగ్యాంగా ఉంటే నే కుటుంబం ఆరోగ్యాంగా ఉంటుంది అని తద్వారా ఆరోగ్య సమాజం నిర్మించ బడుతుందని అన్నారు. ఖఊఅ లాలో మహిళలు హెల్త్ పరీక్షలు చె?యువకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో 27డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల కిరణ్ కుమార్ , తిఃటబ బబీజూవతీలతిబనీతీ బ రేణుక . వార్డ్ ఆఫీసర్ బిష్తతితీబీఎజీశ్రీ , అూ సునీత , అంగన్వాడీ టీచర్స్ ఖీఖూ, మహిళలు పెద్ద సంఖ్య లో హాజరు అయినారు

## ఫైనాన్షియర్లు నన్ను వేధించినట్లు ఇతరులను వేధించొద్దు"

## భార్య, ఇద్దరు పిల్లలను హతమార్చి తాను ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

## ఫైనాన్సియర్ల వేధింపులే కారణమంటూ వాట్సాప్ స్టేటస్

వనపర్తి ఖిల్లా ఘనపురం మండల సల్కిలాపురం గ్రామ శివారులోని 52 ఎకరాల మామిడితోటను గత ఆరేళ్లుగా లీజుకు తీసుకుంటున్న మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం డోకూరు గ్రామానికి చెందిన గంగల నర్సింహులు(40) మామిడి తోట సాగు రుణం తీసుకున్నాడు. ఆరేళ్లుగా చేసిన రూ.60 లక్షల అప్పు, వడ్డీతో సహా రూ.1.20 కోట్లకు చేరగా, ఊర్లో ఉన్న ఇంటిపై రుణం తీసుకుని కొంత అప్పు తీర్చాడు. మిగతా అప్పు తీర్చాలని ఫైనాన్షియర్లు వేధిస్తున్నారని, ఇంటికి నోటీస్ అంటించి బంగారం తీసుకెళ్లారని, తనను వేధించినట్లు ఇంకెవరినీ వేధించొద్దని వాట్సాప్ స్టేటస్ పెట్టాడు. వరుసకు అల్లుడైన వ్యక్తికి ఫోన్ చేసి భార్య ఎల్లమ్మ(33)ను ఉరి వేసి చంపేశానని, పిల్లలు(సాయినిహాల్(15), సాహితీశ్రీ(12))లను సంపులో పడేశానని, తాను కూడా చనిపోతున్నానని చెప్పాడు. ఉదయం మామిడి తోటకు వచ్చి చూడగా, విగత జీవులుగా పడి ఉన్న కుటుంబాన్ని చూసి బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు నర్సింహులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్ ప్రభుత్వ పాలసీలు తుగ్లక్ పాలసీలు.

**రేవంత్ 2034 వరకు నేనే సీఎం అంటున్నావు కదా.. నీకు దమ్ముంటే ఇప్పుడే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని సవాలు విసురుతున్న**

**- దద్దమ్మ ప్రభుత్వం ఎన్నుకున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**

**- వెంటనే ప్రతి గింజ కొనుగోలు చేయాలని హెచ్చరిస్తున్నాము.**

**ఎంపి ఈటల రాజేందర్.**



నిర్మల్ రైతు గోస బీజేపీ భరోసా" కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా కడెం, ఖానాపూర్ లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేఎల్పీ లీడర్ మహేష్ రెడ్డి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రైతులతో మాట్లాడారు.

ఇరవై రోజుల నుండి పట్టించుకోలేదు. ఈరోజు హడావుడిగా తరలిస్తున్నారు. ఒక్క క్వింటాకు 80 రూపాయల నుండి 100 రూపాయలు మేమే ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుంది.. హమాలికి 50 రూపాయలు, లారీకి 30 రూపాయలు ఇస్తేనే సంచులు తీసుకుపోతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే మంత్రి మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదు అని రైతులు బీజేపీ నేతలకు వివరించారు.

బీజేపీ వారు డ్రామా చేస్తున్నారని మంత్రులు విమర్శిస్తున్నారు కదా అని రైతుల వద్ద ప్రస్తావించిన ఈటల రాజేందర్.. దానికి రైతులు స్పందిస్తూ.. సీఎం మంత్రులకు "ఫుట్ బాల్" ఆట మీద ఉన్న ఆసక్తి రైతుల మీద, ధాన్యం కొనుగోళ్ల మీద లేదని రైతులు అన్నారు. కేంద్రం డబ్బులు ఇస్తున్నా వీరు మాత్రం కొనుగోళ్లు చేయలేక పోతున్నారు. మేమందరం మార్పు కోసం ఓటు వేసి సీఎంను మంత్రులను చేస్తే వీరు మాత్రం మమ్మల్ని పట్టించుకోవడంలేదని సత్యనారాయణ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పొక్కలు పడ్డ సంచులు ఇచ్చారు. పండిన ధాన్యం మొత్తం కొనడం లేదు. కొన్ని సెంటర్స్ లో అసలు కొనుగోళ్లకోసం ఏర్పాట్లు కూడా చేయలేదనీ బీజేపీ నేతల బృందంకు రైతులు తెలియజేసారు.

ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతన్న మీద పగబట్టి ఇంత మోసం చేస్తారని కలలో కూడా ఊహించలేదు. నాలుగు రోజుల నుంచి మేము తిరుగుతున్నాము ఎక్కడికి వెళ్లినా ఒకటే వేదన ఒకటే దుఃఖం ఇంత శిక్ష ఈ ప్రభుత్వం ఆ మీద ఎందుకు వేస్తుందని రైతులు ఏడుస్తున్నారు. - మీరు వస్తున్నారని తెలియగానే బస్తాలు వస్తున్నాయి లారీలు వస్తున్నాయి.. మీరు తిరుగుతుంటే మాకు మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు. వరి ధాన్యం మక్కలు తెల్ల జొన్నలు గోదాములకు చేరుకునేంతవరకు మీ యాత్ర ఆపవద్దు అని కోరుతున్నారు. - కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మూర్ఖంగా అనాలోచితంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని ఊహించలేదు. తెల్ల జొన్నలు ఎకరానికి 30 క్వింటాలు దిగుబడి వస్తే 10 క్వింటాలు మాత్రమే కొంటామని ప్రభుత్వం చెప్తుంది ఈ ప్రభుత్వానికి బుద్ధి జ్ఞానం ఉందా అని రైతులు అడుగుతున్నారని అన్నారు.

అసలు వ్యవసాయ పట్ల వీరికి అవగాహన ఉందా అని ప్రశ్నిస్తున్నారు. - మొక్కజొన్నలు 40 క్వింటాళ్లు దిగుబడి వస్తుంటే ఇరవై ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే కొంటామని ప్రభుత్వం ప్రకటిస్తే మిగిలిన మక్కలు ఎక్కడ అమ్ముకోవాలి. సన్ ఫ్లవర్ 5 వేలకు కొనే దిక్కులేదు.. నూనె గింజలు పండించండి అనే ప్రకటించావు కదా ఎందుకు కొనడం లేదని ప్రశ్నిస్తున్నాను. - బిడ్డా ఇదేనా నీ రైతు భరోసా.. - ఇదేనా నీ రైతు పాలసీ. కౌలు రైతులకు మార్కెట్ లో ధాన్యం అమ్ముకోవడానికి వీలు లేదు. భూమి యజమాని వచ్చి థంబ్ పెట్టాలి అంటున్నారు. ముంబైలో, దుబాయిలో, హైదరాబాద్ లో ఉన్న రైతు ఎలా వస్తాడు అనే సోయి ఈ ప్రభుత్వానికి ఉందా అని నేను అడుగుతున్నా. - నీ పాలసీలు తుగ్లక్ పాలసీలగా ఉన్నాయి. మెదడు లేని పాలసీలుగా ఉన్నాయి. ఇలాంటి పద్ధతులన్నీ పక్కనపెట్టి పండించిన ప్రతి గింజ కొంటానని ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. 2034 వరకు ఉంటానని అనుకుంటున్నావా బాబు.. నీకు కాలం దగ్గర పడిందని అన్నారు.

దమ్ముంటే ఇప్పుడే రాజీనామా చేయి ఎన్నికలకు రా నీ సంగతి ఏందో తెలుస్తుంది. - ఆ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి తొమ్మిదిన్నర ఇల్లు పట్టింది కానీ నీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి మూడేళ్లలోనే తేలిందని రైతులు అంటున్నారు. - ఎంత పంట దిగుబడి వస్తుందని అంచనాలు లేవా ఆ మాత్రం బుద్ధి జ్ఞానం లేకుండా పనిచేస్తున్నారా. అంచనాలకు అనుగుణంగా బస్తాలు, హమాలీలు, లారీలు, గోదాములు ఎందుకు ఏర్పాటు చేసుకోలేకపోయారు. - మేము రైతులకు భరోసా కల్పించడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి వస్తే రాజకీయాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు బిడ్డ రా ఇక్కడికి తెలుసుకుందాం - నీకు రైతుల దగ్గరికి వచ్చే ముఖం దమ్ము లేదు. - ప్రెస్ మీట్ లు మా మీద పెట్టడం కాదు బిడ్డ.. రైతుల దగ్గరికి వచ్చి మాట్లాడండి. రైతులను ఆదుకునే ప్రయత్నం చేయండి తప్ప ఎదురు దాడి మంచిది కాదు. - రైతులారా గమనించండి ఇలాంటి దద్దమ్మలను ఎన్నుకొని మనం బాధపడుతున్నాము. చివరి గింజ కొనే వరకు రైతులకు మేము అండగా ఉంటామని అన్నారు.

ఈ యాత్రలో బీజేపీ శాసనసభ పక్ష నాయకులు మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామారావు పటేల్, హరీష్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి.. ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య అంజిరెడ్డి, జీలని రెడ్డి స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## హై పెర్ఫార్మర్ రాష్ట్రం గా తెలంగాణ

### (సి.హెచ్.ప్రతాప్)

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన జాతీయ లాజిస్టిక్స్ ర్యాంకింగ్స్ 'లీడ్స్-2025' నివేదికలో తెలంగాణ రాష్ట్రం 'హై పెర్ఫార్మర్'గా నిలిచి సరికొత్త రికార్డు సృష్టించింది. గతంలో 'అచీవర్' విభాగంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు మరింత మెరుగైన స్థాయికి ఎదగడం పారిశ్రామిక రంగంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతికి నిదర్శనం. మౌలిక వసతుల కల్పనలో వేగవంతమైన నిర్ణయాలు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

ఈ నివేదిక ప్రకారం, లాజిస్టిక్స్ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు గట్టి పోటీని ఇచ్చింది. హర్యానా, ఛత్తీస్గఢ్, బిహార్ వంటి రాష్ట్రాలతో సమానంగా నిలవడమే కాకుండా, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ కంటే మెరుగైన ప్రదర్శన కనబరచింది. ముఖ్యంగా రాష్ట్రంలోని జలమార్గాలను వినియోగించుకోవాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రశంసించింది. గోదావరి, కృష్ణా, భీమా, మంజీరా, తుంగభద్ర వంటి జాతీయ జలమార్గాలను సరుకు రవాణా కోసం ఉపయోగించుకోవడానికి సిద్ధం చేసిన కార్యాచరణ ప్రణాళికలు ఈ నివేదికలో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చాయి.

పారిశ్రామిక వాడలలో మౌలిక వసతుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఈ గుర్తింపులో కీలక పాత్ర పోషించాయి. ప్రతి పారిశ్రామిక పార్కులో కనీసం ఐదు ఎకరాల భూమిని లాజిస్టిక్స్ అవసరాల కోసం కేటాయించడం, భారీ వేర్హౌసింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటి విధానాలను కేంద్రం అభినందించింది. నల్లగొండలో 750 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్క్, మెదక్‌లో ప్రతిపాదించిన మల్టీ మోడల్ ప్రాజెక్టు, నిజామాబాద్ ఐసీడీ వంటివి భవిష్యత్తులో రవాణా ఖర్చులను గణనీయంగా తగ్గించి, సరుకు రవాణాను వేగవంతం చేస్తాయి.

కేవలం మౌలిక వసతులకే పరిమితం కాకుండా, మానవ వనరుల అభివృద్ధిపై కూడా రాష్ట్రం ప్రత్యేక దృష్టి సారించింది. 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ద్వారా లాజిస్టిక్స్, ఈ-కామర్స్ రంగాల్లో ప్రత్యేక కోర్సులను ప్రారంభించడం కేంద్రం దృష్టిని ఆకర్షించింది. మొదటి ఏడాదిలోనే 500 మందికి పైగా యువతకు ఈ రంగాల్లో శిక్షణ అందించడం విశేషం. వేర్హౌస్ మేనేజ్మెంట్, సప్లై చైన్ మేనేజ్మెంట్ వంటి విభాగాల్లో నైపుణ్యం పెంచడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నివేదిక పేర్కొంది. రవాణా ఖర్చులు తగ్గడం వల్ల స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గిరాకీ పెరిగి, రాష్ట్ర ఆర్థిక వృద్ధికి నూతన జవజీవాలు అందుతాయి.

ఈ గుర్తింపుతో రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. రవాణా వ్యవస్థలో ఉన్న అడ్డంకులను తొలగించడం ద్వారా వ్యాపార నిర్వహణ సులభతరం అవుతుంది. ఈ 'హై పెర్ఫార్మర్' హోదా తెలంగాణను దేశీయ లాజిస్టిక్స్ మ్యాప్‌లో ఒక కీలక కేంద్రంగా తీర్చిదిద్దింది. నైపుణ్య శిక్షణలో మరిన్ని పెట్టుబడులు పెట్టడం, మౌలిక వసతులను నిరంతరం ఆధునీకరించడం ద్వారా భవిష్యత్తులో తెలంగాణ దేశానికే లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందనడంలో సందేహం లేదు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న పటిష్టమైన విధానాలు, భవిష్యత్ వ్యూహాలు ఈ ప్రగతికి అసలైన సాక్ష్యంగా నిలుస్తూ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడుతున్నాయి.

# కాంగ్రెస్ పార్టీపై బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ ఫైర్

హైదరాబాద్ కర్ణాటక సీఎం సిద్ధి రామయ్యను సీఎం పీఠం నుండి తొలగిస్తూ కాంగ్రెస్ బీసీలకు ద్రోహం చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కర్ణాటక సీఎం సిద్ధి రామయ్యను తొలగించడం అన్యాయం . బీసీలు పాలకులుగా ఉండటం కాంగ్రెస్ కు ఇష్టం లేదు. రాహుల్ గాంధీ మాటలకు, ఆచరణకు ఎక్కడ పొంతన లేదని అన్నారు.

రాహుల్ గాంధీ నోట పేరుకే కులగణన, ఎవరి వాటా వారి కే అన్నమాట అన్నది నీటి మూట లాంటిది. దేశంలోని 29 రాష్ట్రాల్లో కాంగ్రెస్ సీఎంలు నాలుగు రాష్ట్రాలు మాత్రమే. అందులో సిద్ధిరామయ్య తప్ప మూడు రాష్ట్రాల సీఎంలు అగ్రవర్ణాలే . నేడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను తొలగించడంతో ఇక నాలుగు రాష్ట్రాలు అగ్రకుల సీఎంలే . తెలంగాణ, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంతో పాటు ఇక కర్ణాటక రాష్ట్రం కూడా కాంగ్రెస్ అగ్రకులలాకే సీఎం పీఠనీ కట్టబెడుతుంది. బిసి గొర్రె కాపరుల కుటుంబం నుండి వచ్చిన సిద్ధరామయ్యను తొలగించి బడా వ్యాపార వేత్త, అగ్రకులానికి చెందిన డీకే శివకుమార్ నియమించి కాంగ్రెస్ పార్టీ దేశంలో సామాజిక న్యాయాన్ని బొంద పెట్టింది . నాటి నెహ్రూ కాంగ్రెస్ నుండి నేటి రాహుల్ కాంగ్రెస్ వరకు బీసీలకు అన్యాయమే జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ పుట్టుక నుండి నేటి వరకు పార్టీ జాతీయ అధ్యక్షుడుగాని, ప్రధానమంత్రిగా గాని, బీసీలకు అవకాశం కల్పించలే. కర్ణాటక సిద్ధిరామయ్య తొలగించడంతోనే దేశంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమవుతుందని అన్నారు.

# పిడుగురాళ్ల మహానాడులో ఎన్టీఆర్ కు ఘన నివాళులు



పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతి (2026) మహానాడు రెండవ రోజు సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (09 వ క్లస్టర్ ) నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, యువనాయకులు యరపతినేని నిఖిల్ పూలమాలలు వేసి "పేదల పెన్నిధి, సంక్షేమ సారథి అయిన మహనీయునికి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా పిడుగురాళ్ల పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పిడుగురాళ్ల ఐలాండ్ సెంటర్లో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో ప్రతిష్టాత్మకంగా రెండు రోజులపాటు నిర్వహిస్తున్న రెండో రోజు మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని పేదల నుండి రూ.20 కోట్లు కాజేసిన తెలంగాణ బీజేపీ నాయకుడు

## డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ భూమిలో పట్టాలు చేయించిన వైనం

హైదరాబాద్ హైదరాబాద్ ? మేడ్చల్ జిల్లా చెంగిచర్ల గ్రామంలోని సర్వే నంబర్ 58లో 1500 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని హిమాయత్నగర్ డివిజన్ విఠల్ వాడికి చెందిన బీజేపీ సెంట్రల్ జిల్లా సెక్రటరీ రూ.20 కోట్లు వసూలు చేసిన భాగోతం బయటపడింది. 60 గజాల స్థలం ఇప్పిస్తానని ఒక్కొక్కరి నుండి రూ.60 వేల నుండి రూ.3 లక్షలు వసూలు చేసి పట్టాలు కూడా సదరు బీజేపీ నాయకుడు ఇచ్చాడు. అయితే పట్టాలు తీసుకుని భూమి వద్దకు వెళ్లి చూడగా, అది ప్రభుత్వ భూమి అని తెలిసి భూ పరిపాలన కార్యాలయానికి వెళ్లి అడిగితే అవన్నీ నకిలీ పట్టాలని అధికారులు తేల్చారు. దీంతో సదరు బీజేపీ నాయకుడిని నిలదీసేందుకు వెళితే సీపీఐ వాళ్లు ఇచ్చారని చెప్పండి అంటూ బుకాయించాడని, డబ్బులు తిరిగి ఇవ్వమంటే దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరించాడని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీజేపీ నాయకుడిని కఠినంగా శిక్షించి, తమకు న్యాయం చేయాలని బాధితుల డిమాండ్ చేసారు.

# మహబూబ్‌నగర్‌లో దొంగల ఘాతుకం.. ఏకంగా ఎస్బీఐ ఏటీఎం మిషన్‌నే ఎత్తుకెళ్లిన వైనం!

మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా సమీపంలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఎస్బీఐ (ాఃఎ) ఏటీఎం సెంటర్‌లోకి చొరబడి, ఏకంగా ఏటీఎం మిషన్‌నే ఒక వాహనంలో వేసుకుని గుట్టుచప్పుడు కాకుండా పారిపోయారు.పక్కా ప్లాన్‌తో వచ్చిన దుండగులు.. లోపలికి వెళ్లగానే పవర్ సప్లై కట్ చేసి, సీసీటీవీ (అఊఎ) కెమెరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఆపై బోయపల్లి సమీపంలోని పొలాల్లోకి మిషన్‌ను తీసుకెళ్లి, గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి అందులోని నగదును ఊడ్చేశారు.ఖాళీ ఏటీఎం బాక్స్‌ను పొలాల్లోనే వదిలేసి పరారవ్వగా.. అసలు ఎంత మొత్తంలో నగదు చోరీకి గురైందనేది బ్యాంకు లావాదేవీలను పరిశీలించిన తర్వాతే చెప్తామని పోలీసులు వెల్లడించారు. క్లూస్ టీమ్‌తో దర్యాప్తు ముమ్మరం చేశారు

# రంపచోడవరం మండలం ఎర్రం పాలెం గ్రామంలో నాణ్యత లేకుండా సిసి రోడ్

## పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ కు ఫిర్యాదు ఇచ్చిన ఫలితం శూన్యం

రంపచోడవరం ఎర్రంపాలెం గ్రామంలో రూ.3 లక్షల సీసీ రోడ్డు నాసిరకం.. వేసిన నెలకే గోతులమయం× నాణ్యత పాటించలేదని గ్రామస్తుల ఆరోపణ.. రంపచోడవరం మండలం.



రంపచోడవరం మండలం ఎర్రంపాలెం రామాలయానికి వెళ్లే రహదారి గ్రామంలో రూ.3 లక్షల వ్యయంతో ఇటీవల వేసిన సీసీ రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో నెల రోజులు తిరగకముందే గోతులుగా మారింది. సిమెంట్ కాంక్రీట్ ఊడిపోయి కంకర తేలుతుండటంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎర్రం పాలెం గ్రామంలో ప్రధాన వీధిలో గ్రామ పంచాయతీ నిధులు రూ.3 లక్షలతో సీసీ రోడ్డును గత నెలలో నిర్మించారు. అయితే కాంట్రాక్టర్ నిబంధనల ప్రకారం పనులు చేయకపోవడంతో రోడ్డు వేసిన కొద్ది రోజులకే పగుళ్లు తేలి, గుంతలు పడ్డాయి. వర్షానికి కాంక్రీట్ కొట్టుకుపోయి ఇనుప చువ్వలు కూడా బయటపడుతున్నాయని స్థానికులు తెలిపారు.

"సిమెంట్, ఇసుక, కంకర నిష్పత్తి సరిగ్గా పాటించలేదు. క్యూరింగ్ కూడా చేయకుండా మామూలుగా వదిలేశారు. రోడ్డు మందం కూడా తక్కువగా వేశారు. చేతితో గోకితేనే కాంక్రీట్ ఊడి వస్తోంది. రూ.3 లక్షల ప్రజాధనం వృధా అయింది" అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం రోడ్డు వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు నడవడానికి కూడా భయపడుతున్నారని వాపోయారు.

## అన్యాయంగా బీఆర్ఎస్ నేతలను జైలుకు పంపించారు

హైదరాబాద్ బెల్ట్ షాపులు వద్దని పోరాడిన బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా జైలుకు పంపించారు. స్టేషన్ బెయిల్ వచ్చే సెక్షన్ల ప్రకారం కేసులు పెట్టినా కావాలనే అర్ధరాత్రి జడ్జి ముందు ప్రవేశపెట్టి జైలుకు పంపించారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన పోలీస్ అధికారుల మీద చర్యలు తీసుకునే వరకు పోరాడతామని అన్నారు.

## సిరిపూర్లో చిరుత సంచారం

నిజామాబాద్ జిల్లా సిరిపూర్ లో చిరుత సంచారం కలకలం రేపింది. రాత్రి సమయంలో గ్రామంలోకి చిరుత వచ్చింది. పశువులను తినడానికి వచ్చిన చిరుత కుక్కలు గట్టిగా అరవడంతో పారిపోయింది. సీసీటీవీ ఫుటేజ్లో చిరుత కనిపించడంతో భయాందోళనలో గ్రామస్తులు వున్నారు. స్థానికుల పిర్యాదు తో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమైయారు.

## ఎన్టీఆర్ కు పవన్ కళ్యాణ్ నివాళులు

అమరావతి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నివాళు లర్పించారు. పవన్ మాట్లాడుతూ కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్నారు. రాజకీయ జీవితంలో ప్రజాపక్షం వహించారు.. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ సేవలు మరువలేనివి. రూ.2కే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చారు.. ఆ స్ఫూర్తితోనే అన్నక్యాంటీన్లు పెట్టడం జరిగిందని అన్నారు.

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళు లర్పించిన జూనియర్ ఎన్టీఆర్

ుఆఖ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నందమూరి తారకరామారావు జయంతి నేడు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళులు అర్పించారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

# కేఎన్ఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు




పిడుగురాళ్ల, :రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, కెఎన్ఆర్ విద్యా సంస్థలు ఆధ్వర్యంలో జరిగిన స్వర్గీయ ఎన్టీ రామారావు జన్మదినోత్సవ వేడుకల నందు డైరెక్టర్స్ కోనేటి నరసింహరావు, బాడిస మస్తాన్ రావు పాల్గొన్నారు. కేక్ కటింగ్ అనంతరం వారు మాట్లాడుతూ, తెలుగు తెర వెలుగు, నాయకుడిగా, తెలుగు ప్రజ మీద తనదైన ముద్రవేసిన మహోన్నత మనీషి నందమూరి తారక రామారావు అని అన్నారు. సినిమాలకు, రాజకీయాలకు అతీతమైన విలక్షణమైన వ్యక్తిత్వం, దేశభక్తితో పాటు తెలుగు భాష పట్ల అవ్యాజమైన ప్రేమ కలిగిన వ్యక్తి, తెలుగు వాడినంటూ గర్వంగా చెప్పుకున్న తెలుగు రేడు ఆయన ఎన్టీఆర్ వ్యక్తిత్వం చిరస్మరణీయమైనది అన్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమైనది అన్నారు. జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొండమోడు లోని దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ అనాధ పిల్లల వృద్ధుల అనాధాశ్రమం నందు డిగ్రీ కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బుక్స్ మరియు కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు సాధినేని నరసింహారావు, తెలగపల్లి గోపికృష్ణ, ఆలూరి ప్రసన్నకుమార్, కోనేటి ప్రసన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ చైర్మన్ గరికపాటి శంకర్రావు పాల్గొన్నారు

## జగన్ మోహన్ రెడ్డిది క్రిమినల్ మైండ్?

తెలుగుదేశం పార్టీ గత 44 సంవత్సరాలుగా ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా ప్రతి ఏటా 'మహానాడు' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కోల్లు రవీంద్ర తెలిపారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఆయన పేర్కొన్నారు. ??వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిది ఒక 'క్రిమినల్ మైండ్' అని, రాష్ట్రం అభివృద్ధి చెందడం ఆయనకు ఎంతమాత్రం ఇష్టం లేదని విమర్శించారు.?"జగన్ మోహన్ రెడ్డి పాలన ప్రజావేదిక కూల్చివేతతోనే ప్రారంభమైంది. ఆఖరికి మా పార్టీ కార్యాలయాలపై కూడా దాడులు చేయించారు. దీన్ని బట్టే ఆయన ఎలాంటి వినాశకర మనస్తత్వం కలిగినవారో అర్థం చేసుకోవచ్చు" అని రవీంద్ర మండిపడ్డారు.

# కొలిమిగుండ్ల మండలంలో ఘనంగా ఎన్టీఆర్103వ జయంతి వేడుకలు...



కొలిమిగుండ్ల మే 28 కొలిమిగుండ్ల మండలంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి ఘనంగా నిర్వహించారు. రెండు చోట్ల నిర్వహించిన క్లస్టర్లలో టిడిపి మహానాడు 2026 విజయవంతమైందని టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మీరెడ్డి సంయుక్తంగా కలిసి గురువారం నాడు తెలియజేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కొలిమిగుండ్ల రాంకో కళ్యాణమండపం నుండి బృందావన్ కళ్యాణ మండపం వరకు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహానాడు కార్యక్రమాన్ని తిలకించడానికి రెండు చోట్ల డిజిటల్ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. రెండవ రోజు మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టిడిపి మండల అధ్యక్షుడు మూల రామేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెండు క్లస్టర్లలో మహానాడుకు వచ్చిన నాయకులు కార్యకర్తలకు భోజన వసతిని కల్పించారు.ఈ కార్యక్రమంలో మూలే రామేశ్వర్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మీరెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, వెంకట మల్లారెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, గొంగటి హుసేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, అంబటి వివేకానంద రెడ్డి, అంబటి ప్రకాశ్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, మూల శివారెడ్డి, సూరి, వెంకటేశ్వర్లు, చౌదయ్య, తోట అమర్నాథరెడ్డి, తోట నాగమల్లారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, బాయికాటి బ్రదర్స్, రఘురామిరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, ఈశ్వర్ రెడ్డి,పల్లె వెంకటేశ్వర రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, రవి ప్రకాశ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లోకేపల్లె మధు ప్రసాద్ రెడ్డి, అందే రాము, రవికుమార్, చంద్ర, మందా విజయ్, కమ్మవారిపల్లె వెంకటేశ్వరరావు, కత్తి రామదాసు, పెద్ద వెంతుర్ల చెన్నారెడ్డి, ఎర్రగుడి రాజగోపాల్, నిమ్మకాయల దస్తగిరి, నాగిశెట్టిపల్లె సురేష్ నాయుడు, వేణు యాదవ్, చిన్నపరెడ్డి, లోకనాథరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, భూపాల్, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు





**జహీరాబాద్, మే 28 ప్రజా బలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గం లోని జహీరాబాద్, కోహీర్, జరా సంఘం, న్యాల్కల్, ముగుడంపల్లి మండలాల్లో ముస్లిం సోదరులు పర్వదిన వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానం తో పాటు వివిధ గ్రామాల్లో ఈద్గాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ తన్వీర్, మున్సిపల్ చైర్మన్ యూనుస్, నాయకులు ఖండెం నరసింహులు, కాజా మియా, హుగ్గిలి రాములు, మున్సిపల్ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కంటి శిబిరంలో 112 మందికి కంటి పరీక్షలు, 50 మందికి కంటి ఆపరేషన్లు....



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గురువారం నాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 112 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 50 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో
లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు శిబిరం లో ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు,మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు జీవితకాలము కంటిచూపును కలిగి ఉండుటకు నిత్య భోజనంలో విటమిన్ ఏ కూడిన క్యారెట్, ఆకుకూరలు,చేపలు, ఆహార పదార్థాలు అధిక మొత్తంలో తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి,సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు దుస్తులు, నగదు ప్రోత్సాహకాలను అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** గురువారంబక్రీద్ పండుగ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో రవాణా సేవలను అందిస్తున్న ముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దుస్తులు, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.
పండుగ సమయంలో కూడా వరి ధాన్యం రవాణా సేవలను నిరంతరాయంగా కొనసాగిస్తూ రైతులకు సహకరిస్తున్న డ్రైవర్ల సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి



వచ్చిన డ్రైవర్ల సేవలను అభినందిస్తూ వారికి ప్రోత్సాహకాలు అందజేశారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకున్న ముస్లిం సోదరులు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి 28** ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ ఈద్గా వద్ద ఈ రోజు 8 గంటలకు జామ మసీదు ఇమామ్ అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో ఈదుల్ ఆజ్ హా నమాజు భక్తి శ్రద్ధలతో చేసుకోవడం జరిగింది. నమాజ్ తర్వాత అందరూ అభినందనలు తెలియజేసుకుంటూ ఒకరికొకరు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో జామ మసీదు అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా తో పాటు పెద్దలు రజాక్,మహబూబ్ హుస్సేన్ ,సులేమాన్,అన్వర్, అఫ్రిది,రహీమ్,తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికపై అఘాయిత్యం అనే వార్తలు రాసిన విలేకరులపై శాపం పెట్టిన మంత్రి సీతక్క



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 28 2026** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో మైనర్ బాలికపై అఘాయిత్యం అనే వార్తలో రాసిన పత్రికలపై ఘాటుగా సమాధానం ఇచ్చిన శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క
ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పందిస్తూ మైనర్ల పై వార్తలు రాసే ముందు సత్యం అసత్యం తెలుసుకొని వార్తలు ప్రచురించాలని ఆమె అన్నారు పిల్లల భవిష్యత్తును రోడ్డుపైకి తీసుకురావద్దని రాజకీయ కుట్రతో రాజకీయ నాయకులతో పాలు పంచుకోవద్దని ఆమె అన్నారు ముఖ్యంగా ఏటూరు నాగారం రెండు రోజులుగా జరుగుతున్న ఈ సంఘటనపై ఈరోజు మహిళల ముందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఇలాంటి తప్పిదాలకు వడిగట్టిన వారినీ ఎవరిని వదిలిపెట్టమని ఇంట్లో ఉన్న పిల్లలని రోడ్డుపైకి తెచ్చిన ప్రతి ఒక్కరిని శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని తప్పుడు వార్తలు రాసిన విలేకరులపై సంబంధిత ఆఫీసులకు ఫిర్యాదు చేస్తామని ఆమె అన్నారు రాజకీయంగా మాపై ఏమైనా కోపాలుంటే మాపై చూచుకోవాలని తప్ప ప్రజలపై కోపాలని చూపవద్దని ఆమె అన్నారు ముఖ్యంగా పాత్రికేయులు స్వేచ్ఛాయితంగా పనిచేయాలి తప్ప బలోపేతాలకు లొంగి తప్పుడు వార్తలు రాసి ప్రజల జీవితాలతో చెలగాట మాడవద్దని ఆమె అన్నారు పత్రికను స్వేచ్ఛను కాపాడే విధంగా వార్తలు ప్రచురించాలి తప్ప తప్పుడు వార్తలు అసత్యపు వార్తలు రాసి పత్రిక స్వేచ్ఛను దిగజార్చవద్దని విలేకరులను కోరారు
నిజంగా దీంట్లో ఏమైనా తప్పితముంటే తప్పకుండా వారిపై శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటానని నేను ఒక శిశు సంక్షేమ శాఖ మంత్రిని కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో దీనిని వదలనని నా ని భేదం లేకుండా ప్రతి ఒక్కరిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూడలేక మేడారం జాతరలో కూడా ఇలాంటి అసత్యపు వార్తలు రాసి రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దిగజార్చే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కుట్రలను భగ్నం చేసిన పరిస్థితి మేడారంలో కనబడుతుంది అన్నారు ఏటూరు నాగారంలో జరిగిన సంఘటనపై అమ్మాయి తల్లిదండ్రులు గాని ఇతర బంధువులు గాని దీనిపై ఎలాంటి ఫిర్యాదు చేయలేదని పోలీస్ స్టేషన్ కి వెళ్లలేదని అధికారులు చెబుతున్నారు
ఇప్పటికైనా పాత్రికేమిత్రులు నిజాన్ని తెలుసుకుని వార్తలు ప్రచురించి ప్రజలకు నమ్మకంగా ఉండాలని కోరారు

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం
# వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి.
## మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 28 2026** గురువారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, మంగపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్





పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.
ఆడబిడ్డల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని, చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలని, బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్హులైన లబ్ధిదారులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, మంగపేట తహసీల్దార్ తోట రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావాన్ని పెంపొందించే బక్రీద్ సంబరాలు



**ఏటూర్ నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి 28 2026** కన్నాయిగూడెం మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి గూరేవుల లక్ష్మీపూర్ గ్రామాల్లో ఈదుగాలో ముస్లింలు బక్రీద్ బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు ఈదుగలో ప్రార్థనలు చేసుకుని ఒకరికి ఒకరు అలా బలే గా సంతోషం వ్యక్తం చేశారు
ఈ కార్యక్రమంలో మత పెద్దలు రియాజుద్దీన్ షాయక్ ఎస్ కే అలీమ్ వలిహేదర్ మహమూద్ లతీఫ్ పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయికి ఎంపికైన అథ్లెటిక్స్ క్రీడాకారులు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 28 2026గురువారం ములుగు జిల్లా బండారుపల్లి గురుకులం పాఠశాలలో జరిగిన అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలలో ఏటూర్ నాగారం మండల కేంద్రంలో కీడా ప్రాంగణంలో నిత్యం సాధన చేస్తున్న క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు

1) పి పూజిత 14 ఇయర్స్
2) కే వర్షిత అండర్ 8 –
3) బి శ్రీరామ్ అండర్ 16
4) వై నందిని షాట్ పుట్
5. భవాని అండర్16
6.) ఈ హరిప్రియ అండర్16

విభాగంలో ఎంపిక అయ్యారు వీరు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని కోచస్ పర్వతాల కుమారస్వామి, కె. భవన తెలిపారు

# జూన్ 3న గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం.

హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్, మే 28: గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ(జీహెచ్ జే ఎంఏసీ హెచ్ సీ) సర్వసభ్య సమావేశం జూన్ 3వ తేదీ ఉదయం 10 గంటలకు చిక్కడపల్లిలోని త్యాగరాయగానసభ లో జరుగుతుందని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేందుకు ఇటీవల ప్రక్రియను ప్రారంభించిన సందర్భంలో జరుగుతున్న ఈ సర్వసభ్య సమావేశం అత్యంత కీలకమైనదని, సొసైటీ సభ్యులందరు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని వారు ఒక ప్రకటనలో కోరారు.జీహెచ్ఎంసీ పరిధిలో పని చేస్తున్న దాదాపు 1350 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని,వీరిలో అత్యధిక శాతం జర్నలిస్టులు ఇరవై నుంచి 30 ఏళ్ళ సీనియారిటీ కలిగి ఉన్నారని పేర్కొన్నారు. 2008 నుంచి ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉండి ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, కొంతమంది సీనియర్ పాత్రికేయులు ఇళ్ళస్థలాలు పొందకుండానే చనిపోయారని వారు తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జూన్ 3న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఇళ్ళస్థలాల సమస్య పై చర్చించి ఇళ్ళస్థలాల సాధనకు కార్యాచరణను రూపొందిస్తామని, ఇందుకోసం సీనియర్ సభ్యులతో కమిటీ వేస్తామని వారు పేర్కొన్నారు.

# మహానాడు పై వైసీపీ విమర్శ

తిరుపతి మే 28 తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు మాజీ మంత్రి రోజా. మహానాడు స్టేజ్‌ల మీద రికార్డింగ్ డాన్సులు పెట్టి ప్రజలు తీసుకొచ్చే ఎత్తుగడలు వేశారని ఆరోపించారు. టీడీపీ కార్యకర్తలు కూడా మహానాడును పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు.. ఇది మహానాడు కాదు దగా నాడని ప్రజలకు అర్థమైందన్నారు. మహానాడు వేదికపై టీడీపీ నేతల భాష, బాడీ లాంగ్వేజ్ అసహ్యంగా ఉందని.. ఇది సైకిల్ పార్టీ మహానాడా?.. సైకో పార్టీ మహానాడా? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ కాలి గోటికి సరిపోని వారు కూడా మహానాడు పేరుతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహానాడులో వైఎస్ జగన్ నామస్మరణ చేశారని.. ఆయన పేరు చెబితేనే టీడీపీ నేతలకు వెన్నులో వణుకు పుడుతోందన్నారు. గొడ్డలి పార్టీ వైఎస్సార్‌సీపీ కాదు టీడీపీనే.. వివేకా హత్యకేసు నిందితుడు దస్తగిరి, టీడీపీకి సంబంధించిన లాయర్ ఒక్కరేనని విమర్శించారు. వివేకా హత్యలో టీడీపీ హస్తముందని ఆరోపించారు.వైఎస్ జగన్ మహిళా పక్షపాతిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన చేశారని.. చంద్రబాబు మాత్రం మహిళా కక్షపాతిగా మారారంటూ రోజా మండిపడ్డారు. చంద్రబాబు మహానాడు వేదికగా రెండు నాలుకల ధోరణి ప్రదర్శించారని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టే రోజే టీడీపీ మహిళా నేతలంతా ఢిల్లీకి వెళ్లారని.. బిల్లు వీగిపోయిన తర్వాత సాయంత్రం పార్టీ చేసుకున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నవారిని కలిశారు కాబట్టి వాళ్లంతా మహిళా ద్రోహులన్నారు. మహిళా బిల్లు వీగిపోవడానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పార్టీకి వారంతా హాజరయ్యారని.. కాంగ్రెస్‌తో టీడీపీకి హాట్‌లైన్ బంధముందని గతంలో జగన్ చెప్పిన మాట నిజమైందన్నారు. ఉదయం బీజేపీతో బ్రేక్‌ఫాస్ట్, సాయంత్రం కాంగ్రెస్‌తో డిన్నర్ అంటూ టీడీపీని టార్గెట్ చేశారు.కూటమిని ఎన్నికల హామీల గురించి ప్రశ్నిస్తే తల్లి, చెల్లి, గొడ్డలి పార్టీ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని రోజా మండిపడ్డారు. చంద్రబాబు హెరిటేజ్ ఆస్తుల్లో తల్లికి, చెల్లికి ఎంత వాటా ఇచ్చారో చెప్పాలని.. ఆయన తల్లితో, చెల్లితో ఉన్న ఒక్క ఫోటో బయట పెట్టాలన్నారు. వైఎస్ జగన్ తన చెల్లికి దేశంలో ఎవరూ ఇవ్వని ఆస్తి ఇచ్చారని.. వైఎస్ వివేకా హత్య గురించి అధికారంలో ఉన్న చంద్రబాబును సునీత, షర్మిల ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.మంత్రి లోకేష్ రైమింగ్ కోసం చౌకబారు విమర్శలు చేయడం తగ్గించుకోవాలన్నారు రోజా. విద్యాశాఖ మంత్రిగా టోటల్ ఫెయిల్.. కూటమి నేతలు కాళ్లు పట్టుకుంటే గెలవలేని లోకేష్.. వైఎస్ జగన్ నాట్ సేమ్ అంటూ సెటైర్లు పేల్చారు. వైఎస్ జగన్ మూడు నెలల్లో లక్షా 30వేల ఉద్యోగాలు ఇచ్చారని.. లోకేష్ 15వేల టీచర్ పోస్టుల్ని అమ్ముకున్నారని ఆరోపించారు. సుగాలి ప్రీతి పేరు చెప్పి కూటమి అధికారంలోకి వచ్చిందని. ఆమెకు వెంటనే న్యాయం చేయాలన్నారు. ఈ రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీనలు గాలికి వదిలేశారని.. వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో విడుదల చేసి బుక్ లెట్ ప్రతి గడప గడపకు ఇస్తామన్నారు మాజీ మంత్రి రోజా.

# బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సు

## అందరి సహకారంతో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత



ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి మే 28 శుక్రవారం, తేదీ 29.05.2026న ఉదయం 10 గంటలకు ఏటూరునాగారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

సమ్మక్క సారక్కతాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం ఃవాజేడు మండలాలకు చెందిన వివిధ మతాల మత పెద్దలు, వివాహాలు నిర్వహించే వ్యక్తులు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులు తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక,ఆరోగ్యపరమైన ప్రభావాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

# ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ (ఈద్-ఉల్-అజ్హా) శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ.



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి, సమానత్వానికి ప్రతిరూపమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. దైవప్రేమతో సాటి మనుషుల పట్ల కరుణ, దయాగుణం కలిగి ఉండాలని, ఉన్నదానిలో లేనివారికి దానం చేయాలని ఈ పండుగ మనకు నేర్పుతుందన్నారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా మీ జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని, సమాజంలో సోదరభావం మరింత పెంపొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.అందరికీ ఈద్ ముబారక్ శ్రీ సీ,దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి.

# పినరయి విజయన్‌పై ఈడి దాడులకు వ్యతిరేకంగా కడప అంబేద్కర్ సర్కిల్ లో సీపీఎం నిరసన

ప్రజాస్వామ్యంలో భిన్న అభిప్రాయాలను అణచివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం తగదని, ఇటువంటి చర్యలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కేరళం మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ ఇంట్లో ఈడీ సోదాలు బీజేపీ చేయిస్తున్న రాజకీయ దాడేనని సీపీఐ (ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుల కామనురు శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్గా దాడులు చేయిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ సర్కారు దుర్వినియోగం చేయడాన్ని తప్పుబట్టారు. కడప అంబేద్కర్ సర్కిల్ లో సీపీఎం నిరసన× అనంతరంలో మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ఆయనతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సీపీఐ(ఎం) నేతలపై ఒక్క కేసు కూడా లేదని నొక్కి చెప్పారు. సీపీఐ(ఎం) విలువలతో కూడిన నీతివంతమైన పార్టీ అన్నారు. కార్పొరేట్ సంస్థల నుంచి ఇతర పార్టీల మాదిరిగా ఎన్నికల బ్రాండ్లు సేకరించలేదన్నారు. కేరళంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులపై ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కేసులున్నాయని గుర్తుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సీపీఐ (ఎం) నేతలను టార్గెట్ చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలతో రాజకీయ దాడి చేయిస్తున్నదని విమర్శించారు. ఈ విషయంపై ప్రజలను సమీకరించి రాజకీయ, న్యాయ పోరాటాలు చేయనున్నట్టు ప్రకటించారు. విజయన్పై ఈడీ దాడులను నిరసిస్తూ వేలాది మంది ప్రజలు రోడ్లెక్కి నిరసన తెలుపుతున్నానుకేరళలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న సీపీఎం పార్టీ నేతలపై అసత్య ఆరోపణలు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు.

# తెలంగాణకు టీడీపీ కావాలి

విజయవాడ, మే 28 తెలంగాణకు టీడీపీ అవసరం ఉందని ఆ పార్టీ నాయకురాలు జ్యోత్స్న.. మహానాడులో పేర్కొన్నారు. తెలంగాణకు నారా లోకేష్ లాంటి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కావాలని తెలిపారు. ఏపీ విద్యా శాఖకు నారా లోకేష్ మంత్రిగా ఉన్నారని.. కానీ తెలంగాణలో విద్యా శాఖకు ప్రత్యేక మంత్రి లేరని ఆమె ఎద్దేవా చేశారు. తెలంగాణలో 22 ఏళ్లుగా టీడీపీ అధికారంలో లేకపోయినా.. తాము పార్టీని వీడకుండా జెండా పట్టుకుని నిలబడ్డామని జ్యోత్స్న వెల్లడించారు.ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు సందర్భంగా టీడీపీ తెలంగాణ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న.. సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అవసరం ఉందని ఆమె తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడి దిశానిర్దేశం తెలంగాణ రాష్ట్రానికి అవసరమని జ్యోత్స్న పేర్కొన్నారు. ఇక డైనమిక్ ఆలోచనలు ఉన్న నారా లోకేష్ వంటి నేత తెలంగాణకు కావాలని ఆమె కోరారు. అందుకే మళ్లీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని జ్యోత్స్న వెల్లడించారు.మహానాడులో భాగంగా తెలంగాణ విద్యాభివృద్ధి అనే తీర్మానం ప్రవేశపెట్టిన జ్యోత్స్న.. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలకు సామాజిక న్యాయాన్ని దివంగత నేత ఎన్టీఆర్ కల్పిస్తే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు విస్తృత అవకాశాలు ఇచ్చారని జ్యోత్స్న గుర్తు చేశారు. భవిష్యత్ నైపుణ్యాన్ని నారా లోకేష్ ఇస్తున్నారని పేర్కొన్న జ్యోత్స్న.. దాన్ని తెలంగాణకు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో టీచర్ పోస్టుల భర్తీని పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టీ ఎన్నడూ ఓట్ల కోసం రాజకీయం చేయదని తెలిపిన జ్యోత్స్న.. గత 22 ఏళ్లుగా రాష్ట్రంలో అధికారంలో లేకపోయినప్పటికీ.. పసుపు జెండాను మాత్రం తాము అనుక్షణం గుండెల్లో పెట్టుకుని.. కష్టపడి, పోరాడి నిలబడేవాడే తెలంగాణ కార్యకర్త అని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగం, అభివృద్ధి అనేవి తెలుగుదేశం పార్టీ విధానమని జ్యోత్స్న వెల్లడించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ వేసిన పునాది వల్ల విద్యా విప్లవం రావాలని.. కానీ రాష్ట్ర విభజన తర్వాత ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ వంటి యూనివర్సిటీలు ర్యాంకింగ్‌లోనూ వెనుకబడ్డాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లు పేద పిల్లలకు గర్వంగా మారాలని.. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ భరోసాగా ఉండాలని జ్యోత్స్న పేర్కొన్నారు. చదువుకుని డిగ్రీలు ఉన్న యువతకు ఉద్యోగాలు రావాలని.. కానీ తెలంగాణలో ఇవేవీ రాలేదని చెప్పారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మాటలు పెద్దవి.. చేతలు శూన్యమని ఎద్దేవా చేశారు.

## భారత మామిడి పండ్ల దిగుమతులపై జపాన్ నిషేధం

న్యూఢిల్లీ, మే 28 భారత మామిడి ఎగుమతిదారులకు జపాన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ సీజన్‌కు గాను భారత మామిడి పండ్ల దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోని క్రిమిసంహారక కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని జపాన్ తనిఖీ బృందం గుర్తించడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామంతో మామిడి ఎగుమతిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు.ఉత్తరప్రదేశ్‌లోని రెహ్మాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్లాంట్‌లో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ (వీహెచ్ టీ) ప్రక్రియలో లోపాలు ఉన్నట్లు జపాన్ అధికారులు గుర్తించారు. పండ్లను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడానికి ఈ ప్రక్రియ చాలా కీలకం. ఈ నేపథ్యంలో, మార్చి 2 తర్వాత జారీ చేసిన భారతీయ సర్టిఫికెట్లతో వచ్చే మామిడి షిప్‌మెంట్‌లను అంగీకరించబోమని జపాన్‌కు చెందిన యొకోహామా ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ నిషేధం కారణంగా కేసర్, అల్ఫాన్సో, లంగ్రా, బంగినపల్లి వంటి ప్రసిద్ధ రకాల ఎగుమతులు నిలిచిపోయాయి.భారత మామిడి ఎగుమతిదారులు ఇప్పటికే పలు సవాళ్లతో సతమతమవుతున్నారు. పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఎగుమతులు 20-30 శాతం పడిపోయాయి. రవాణా ఖర్చులు పెరగడంతో పాటు, కంటైనర్ల కొరత కూడా వేధిస్తోంది. మరోవైపు, దేశంలో తీవ్రమైన వడగాడ్పుల వల్ల పంట దిగుబడి తగ్గింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జపాన్ నిషేధం వారిని మరింత కుంగదీసింది.1986 నుంచి 2006 వరకు కూడా పండ్ల ఈగల కారణంగా జపాన్ భారత మామిడిపై నిషేధం విధించింది. వీహెచ్ టీ ప్రక్రియను అమలు చేశాకే ఆ నిషేధాన్ని ఎత్తివేశారు. ప్రస్తుత సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం జపాన్‌తో చర్చలు జరుపుతున్నప్పటికీ, ఈ సీజన్‌లో ఎగుమతులు తిరిగి ప్రారంభం కావడం కష్టమేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ అవకాశాన్ని పాకిస్థాన్, వియత్నాం, థాయ్‌లాండ్ వంటి దేశాలు అందిపుచ్చుకుంటున్నాయి.

# ఏపీలో సీఎం చంద్రబాబు నాయకత్వం లో సుపరిపాలన

**భవిష్యత్తులో పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధిలో గేమ్ చెంజర్ గా మారడం ఖాయం.**

**పరిశ్రమలు ఏర్పాటు తో పుట్టపర్తి నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి సాధ్యం**

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**

**పుట్టపర్తిలో అంగరంగ వైభవంగా రెండవ రోజు కొనసాగిన డిజిటల్ మహానాడు**



,పుట్టపర్తి:28 పుట్టపర్తి నియోజకవర్గంలో రెండవ రోజు 11 క్లస్టర్లలో ఏర్పాటుచేసిన డిజిటల్ మహానాడు అంగరంగ వైభవంగా ఘనంగా సాగింది. ఎన్టీఆర్ 13 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కొత్తచెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహనీయుడు జయంతి సందర్భంగా తెదేపా శ్రేణులతో కలసి నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో పలువురికి స్వీట్లు ,కేకులు ,బ్రెడ్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. టిడిపి ఒక ప్రాంతీయ పార్టీ ఏర్పాటు చేస్తే నేడు జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లో సంక్షేమం ,అభివృద్ధి కొనసాగుతూ సుపరిపాలన అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం లో పేదలకు రెట్టింపు పింఛన్లు పంపిణీ,చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు తల్లి ఖాతాలో ,రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలో రూ.20వేలు, మహిళలకు ,దివ్యాంగులకు ఆర్టిసి బస్సుల్లో ఉచితం ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తోందని తెలిపారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తోందని తెలిపారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుందని అన్నారు. పుట్టపర్తి నియోజవర్గం లో 193 చెరువులను,2 రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. నియోజవర్గం లో అనేక భారీ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని అందుకు పుట్టపర్తి లో లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ సంస్థ ఏర్పాటు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. అదే విధంగా ఆమడ గూరు లో రూ. 51,400 కోట్లతో సుమారు 33వేల ఎకరాల్లో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుందని తెలిపారు. దీంతో నియోజవర్గంలో సుమారు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో పుట్టపర్తి నియోజకవర్గం పరిశ్రమల హబ్ గా ఐటి హబ్ గా మారడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వ్యాప్తంగా 11 క్లస్టర్లలో ఏర్పాటుచేసిన డిజిటల్ మహానాడు పండుగకు వేలాదిమంది టిడిపి శ్రేణులు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 103వ వర్ధంతి వేడుకలు

స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 103వ వర్ధంతి సందర్భంగా సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ అధ్యక్షులు కుమార్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ ఎన్.కే. విజయ్ రాజ్, మరియు నాయకులు ఆనంద్, శివ, గోపాల కృష్ణ చౌదరి తదితరులు కలిసి యూసఫ్ గూడ లోని ఎల్లారెడ్డి గూడ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన ఘనమైన పరిపాలన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అయితే, ఇటీవల తెలంగాణకు చెందిన కొందరు నాయకులు ఎన్టీఆర్ గారిపై, ఆయన విగ్రహ ఆవిష్కరణపై చేస్తున్న దిగజారుడు వ్యాఖ్యలను సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండిస్తోందని హెచ్చరించారు.

## 'విశ్వనాథ్ & సన్స్' మూవీ ఆగష్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల




సూర్య ? వెంకీ అట్లూరి కలయికలో రూపొందుతోన్న 'విశ్వనాథ్ ు సన్స్' చిత్రం ఈ స్వాతంత్ర్య దినోత్సవ వారాంతంలో ఒక అద్భుతమైన కుటుంబ వినోదాన్ని అందించడానికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

సూర్య అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యామిలీ డ్రామా 'విశ్వనాథ్ ు సన్స్' ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 14న ఘనంగా థియేటర్లలో విడుదల కానుంది. బ్లాక్‌బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. భావోద్వేగాలు, హాస్యం, హృదయాన్ని తాకే కుటుంబ అనుబంధాలతో ఈ సినిమా ప్రేక్షకులకు పూర్తి స్థాయి వినోదాన్ని అందించడానికి సిద్ధమవుతోంది.

టీజర్, టైటిల్ ప్రకటన వెలువడినప్పటి నుంచే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా చిన్నారితో కలిసి సూర్య కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు ఆయన వింటేజ్ చార్మ్‌ను గుర్తు చేస్తూ కుటుంబ ప్రేక్షకులను తక్షణమే ఆకట్టుకున్నాయి.

'సార్/వాథి', 'లక్కీ భాస్కర్' వంటి వరుస విజయవంతమైన చిత్రాలను అందించిన దర్శకుడు వెంకీ అట్లూరి, మరోసారి బలమైన కుటుంబ విలువలు, హృద్యమైన కథనం కలిగిన ఒక ఫీల్ గుడ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌ను అందించబోతున్నారు.

ఈ చిత్రంలో మమితా బైజు, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, బంగ్లాన్ కళా దర్శకుడిగా పనిచేస్తున్నారు.

'విశ్వనాథ్ ు సన్స్' ప్రేక్షకుల మనసులు గెలుచుకొని, ఈ ఏడాది అత్యంత ఆదరణ పొందిన కుటుంబ వినోద చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందనే అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. తమిళనాడులో ఈ చిత్రాన్ని థింక్ స్టూడియోస్ విడుదల చేయనుండగా, రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

నటీనటులు ు సాంకేతిక బృందం:

తారాగణం: సూర్య, మమితా బైజు, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు

## "సమవర్తి" మూవీ నుంచి 'బిహైండ్ ది వుడ్స్ ఆఫ్ సమవర్తి' (మేకింగ్ ) రిలీజ్



వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్. ఆయన హీరోగా నటిస్తున్న కొత్త చిత్రానికి "సమవర్తి" అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఈ రోజు ఈ చిత్ర టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న 16వ చిత్రమిది. "సమవర్తి" సినిమాను రుద్ర పిక్చర్స్ బ్యానర్ ు పంచభూత ప్రొడక్షన్స్, స్ పై శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్. వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ రోజు "సమవర్తి" సినిమా నుంచి 'బిహైండ్ ది వుడ్స్ ఆఫ్ సమవర్తి' (మేకింగ్) రిలీజ్ చేశారు. విష సర్పాలు, క్రూర మృగాలు ఉన్న ప్రమాదకరమైన అడవుల్లో "సమవర్తి" షూటింగ్ ఎంత సాహసోపేతంగా చేశారో ఈ గ్లింప్స్ లో కనిపిస్తోంది. సౌతిండియాలోని 7 అరణ్య ప్రాంతాల్లో, ఇప్పటిదాకా ఎవరూ వెళ్లని 42 లొకేషన్స్ లో ఈ సినిమా షూటింగ్ చేయడం విశేషం. 'సృష్టికైనా, వినాశనానికైనా ఒక పిలుపు రావాలి, ఒక పోరాటం పుట్టాలి, ఒక చిన్న యుద్ధం జరగాలి..' అంటూ "సమవర్తి" కథలోని సంఘర్షణను తెలియజేశారు మేకర్స్. గ్లింప్స్ చివరలో 'ఇక్కడ స్వర్గానికైనా చావే కావాలి తమ్ముడు..' అనే హుక్ లైన్ ఆసక్తి కలిగిస్తోంది.

ఇప్పటికే రిలీజ్ చేసిన "సమవర్తి" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ప్రత్యేకంగా ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ అనే కొత్త జానర్ ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచుతోంది. ఈ చిత్రంతో సత్యదేవ్ పూర్తిగా కొత్త జోన్‌లోకి అడుగుపెడుతూ, ఫుల్-ఫ్లెడ్జ్ యాక్షన్ స్పేస్ వైపు గేర్ మార్చారు.

నటీనటులు – సత్యదేవ్, దిలీష్ పోతన్, రాజీవ్ కనకాల, గనవి లక్ష్మణ్, రవీంద్ర విజయ్, మోహన్ భగత్, తదితరులు

## ఆలియా భట్‌తో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్లింగ్‌గా అనిపించింది – బాబీ డియోల్



యశ్ రాజ్ ఫిల్మ్ రూపొందిస్తోన్న భారీ యాక్షన్ మూవీ 'ఆల్ఫా' లో నటించటం చాలా సరదాగా అనిపించిందని అంటున్నారు బాలీవుడ్ యాక్షన్ స్టార్ బాబీ డియోల్. వ్యక్తులను చంపటానికి శిక్షణ ఇచ్చి పెంచి పెద్ద చేసిన ఓ హంతకురాలి కథతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మరో హీరోయిన్ శర్వారి కూడా నటిస్తోంది. ఇద్దరు హీరోయిన్స్ నటిస్తోన్న ఈ ఫుల్ యాక్షన్ మూవీ ఇండియాలో రూపొందటం చాలా సంతోషంగా ఉందని బాబీ అన్నారు. కచ్చితంగా ఈ ఆల్ఫా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బాబీ డియోల్ మాట్లాడుతూ "నాకు రణ్‌భీర్ కపూర్, ఆలియా భట్ అంటే చాలా ఇష్టం. వాళ్లిద్దరితో కలిసి పని చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటుండేవాడిని. రణ్‌భీర్ కపూర్‌తో అనిమల్ సినిమా చేశాను. ఇప్పుడు ఆలియా భట్‌తో ఆల్ఫా సినిమా చేస్తున్నాను. ఇది నిజంగా నాకెంతో ఆనందాన్నిచ్చే విషయం. ఇండియన్ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ యాక్షన్ సన్నివేశాల్లో నటించటం చాలా గొప్ప విషయం. సినిమా నాకెంతో నచ్చింది. ఎందుకంటే ఇది నాకు కొత్తగా, ఫ్రెష్‌గా ఉంది. ప్రేక్షకులకు థియేటర్స్‌లో ఓ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ వస్తుంది.

ఆలియా భట్ యాక్షన్ సన్నివేశాల్లో నటించిన తీరు.. అందుకు ఆమె సన్నద్ధమైన తీరు నన్నెంతగా ఆకట్టుకుంది. ఎంతో కఠినమైన యాక్షన్ సీక్వెన్స్‌లో ఆమె అద్భుతంగా నటించింది. నేను కలిసి పని చేసిన నటీనటుల్లో ఆలియా భట్ చాలా కష్టపడే తత్వమున్న వ్యక్తి. చాలా నిజాయతీతో పని చేస్తుంది. షూటింగ్‌కు వచ్చే ముందు బాగా సన్నద్ధమవుతుంది. ఎంతో శ్రద్ధతో సెట్స్‌లో పని చేస్తుంది. ఇప్పటి వరకు ఆమె ఇలాంటి పాత్రలో నటించలేదు. అలాంటి పాత్ర కోసం ఆమె సన్నద్ధమైన తీరు చూసి నేను ఆశ్చర్యపోయాను. యాక్షన్ సీక్వెన్స్‌లు చేయటం అంత సులభం కాదు. ఆమె తన శక్తినంతా పెట్టి సినిమా చేయటం నిజంగా గొప్ప విషయం.

నిర్మాత ఆదిత్య చోప్రా, నిర్మాత శివ్ రవాలికి యాక్షన్ సన్నివేశాలు రా అండ్ రియల్‌గా కనిపించాలంటే ఎలా చేయాలనే దానిపై పూర్తి క్లారిటీ ఉంది. కాబట్టి ఈ షూటింగ్‌ను పూర్తి చేయటానికి మేం చాలా కష్టపడ్డాం. అయితే రేపు థియేటర్స్‌లో ఆడియెన్స్ సినిమాను హాయిగా కూర్చుని ఆస్వాదిస్తారు" అన్నారు.

'ఆల్ఫా' మూవీని గ్లోబల్ హిట్ సిరీస్ రైల్వే మెన్ ఫేమ్ శివ్ రవాలి తెరకెక్కిస్తున్నారు. అనీల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జూలై 10న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది.

## ఆంధ్రప్రదేశ్ లోని 'రైతు భరోసా కేంద్రాలను రొయ్య భరోసా కేంద్రాలుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరిన రాజ్యసభ ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ

భీమవరం రాష్ట్రంలో అక్కా రైతులకు కనీస మద్దతు ధర 300 రూపాయలు కల్పించాలని భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. ఇవాళ భీమవరంలో ఆయన రాజ్యసభ సభ్యునిగా ఎంపికై సంవత్సరం పూర్తయిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో దాని ఎగుమతి కోరుకోవడం తోపాటు రొయ్యల ఎగుమతులు అయ్యల ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. 60 60 కౌంట్ రొయ్యలకు 300 రూపాయల ధర రైతులకు కల్పిస్తే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ అవసరం లేదన్నారు. రొయ్యలను ఆహారంగా తీసుకోవడం ఎక్కువ మోతాదులో ప్రోటీన్లు పుష్కలంగా లభిస్తాయని సత్యనారాయణ అన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com